# తెలుగు

# బాలభారతి

## మూడవ తరగతి



# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్–2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డి–4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 13.04.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026–2027 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు
# బాలభారతి
## మూడవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య–శ్రవణ స్వరూపంలోని అధ్యయన–అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2026

**© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.**

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

## తెలుగు భాషాసమితి

**శ్రీమతి భమిడిపాటి శారద**, అధ్యక్షులు

**శ్రీమతి టి. సుశీల**, సభ్యులు
**శ్రీ కే. వై. కొండన్న**, సభ్యులు
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**, సభ్యులు
**శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్**, సభ్యులు
**శ్రీమతి రేఖ దాసరి**, సభ్యులు
**శ్రీమతి విద్యా బెనర్జి**, సభ్యులు
**శ్రీమతి కె. అనురాధ**, సభ్యులు
**శ్రీమతి ఏ. ఎస్. యాదవ్**, సభ్యులు
**శ్రీ ప్రభాకర్ భీమనాథ్**, సభ్యులు
**శ్రీమతి శివకుమారి కుందర**, సభ్యులు

**డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్**, సభ్య కార్యదర్శి

**నాణ్యత సమీక్షకులు**

**శ్రీమతి వడ్డి రాజేశ్వరి** (నాణ్యత నిపుణులు)
**శ్రీ. మోర గణేశం** (న్యాయ నిపుణులు)
**డా॥ జి. శ్రీనివాస్** (CWSN నిపుణులు)

**సంయోజకులు :**

**డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్**
విశేషాధికారిణి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**కాగితం** : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్
**ముద్రణాదేశం** :
**ముద్రకులు** :

**ముఖ చిత్రము:** శ్రీ భటు రాందాస్ బాగలే
**చిత్రములు** : శ్రీ సుహాస్ జగ్‌తాప్
శ్రీ చంద్రశేఖర్ బేగంపూరే
శ్రీ లక్ష్మి కాంత్ కాళే
శ్రీ శ్రీనివాస్ ఎల్. గండూరి
**అక్షర కూర్పు** : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె

**నిర్మితి**

**శ్రీమతి మిథాలి శితప్**
I/C ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ రాజేంద్ర పాండ్లోస్కర్**
నిర్మితి అధికారి

**ప్రకాశకులు**

**శ్రీ హేమంత్ వ. బాబర్**
I/C నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ప్రభాదేవి, ముంబయి – 25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,
ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి
మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

### పార్ట్ – IV A

### ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమున్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష, ప్రాంతీయతత్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా!

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనది. మూడవ తరగతి తెలుగు బాలభారతి పాఠ్యపుస్తకాన్ని మీకు అందిస్తున్నందులకు మిక్కిలి ఆనందముగా ఉన్నది.

విద్యార్థి మిత్రులారా! మీరు ఈ తెలుగు భాషా పాఠ్యపుస్తకాన్ని చదవాలని ఉత్సాహంతో ఉన్నారు. ఈ పాఠ్యపుస్తకాన్ని తెరచి చదవడం ప్రారంభించండి. ఈ పాఠ్యపుస్తకం మీకు తప్పక నచ్చుతుంది.

ఈ పాఠ్యపుస్తకంలో చాలా చక్కని పాఠాలు, చిత్రకథలు, చిత్రవర్ణనలు ఉన్నాయి. ఈ పాఠ్యపుస్తకాన్ని చదివి, మీరు దాని గురించి ఆలోచిస్తారు, చర్చిస్తారు, ప్రశ్నలు అడుగుతారు. తద్వారా మీకు చక్కని సందేశాలు అందుతాయి. వీటన్నింటి ద్వారా మీరు నూతన విషయాలను నేర్చుకుంటారు. ఈ పాఠ్యపుస్తకం లోని గేయాలు, కవితలను మీరు లయబద్ధంగా అభినయంతో ప్రదర్శించగలుగుతారు. ఈ చదవటం, పాడటం స్నేహితులతో కలిసి అభినయంతో పాడటం ద్వారా చాలా ఆనందం కలుగుతుంది.

ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాలు, కవితలు, గేయాలు, చిత్ర వర్ణనలు, చిత్ర కథలు, వివిధ కృత్యాల కొరకు ఇచ్చిన అందమైన చిత్రాలను మీరు తప్పక ఇష్టపడతారు. సందర్భానుసారంగా ఇవ్వబడిన చిత్రాల వలన చదివిన విషయాలు మీకు దీర్ఘకాలం గుర్తుంటాయి. ఈ పాఠ్యపుస్తకం లో వివిధ శీర్షికల కింద ఇచ్చిన అన్ని కృత్యాలు చేయడం ద్వారా మీ భాషా కౌశల్యాలు వికసిస్తాయి. మీ శబ్దసంపత్తి పెరుగుతుంది.

ఈ పాఠ్యపుస్తకం ద్వారా మీరు చక్కగా మాట్లాడటం, చదవటం నేర్చుకుంటారు. అందంగా, గుండ్రంగా వ్రాయడం నేర్చుకుంటారు. ఒకరితో ఒకరు మాట్లాడేటప్పుడు ఆత్మవిశ్వాసంతో సంభాషిస్తారు, ఇంట్లో, బడిలో ఇతర చోట్లలో వ్యవహరించేటప్పుడు తెలుగు భాషను ప్రతిభావంతంగా ఉపయోగించగలుగుతారు. విద్యార్థి మిత్రులారా! తెలుగు భాషను చదవండి, అర్థం చేసుకోండి, మాట్లాడండి, వ్రాయండి, ఆనందంగా నేర్చుకోండి.

మీ విద్యాప్రయాణానికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

(అనురాధ ఓక్)

**సంచాలకులు,**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు

పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

పుణె

తేదీ : 19 ఏప్రిల్ 2026

భారతీయ సౌరమాన తేదీ : 2 వైశాఖం1948, అక్షయ తృతీయ.

# మూడవ తరగతి తెలుగు బాలభారతి (ప్రథమ భాష)
## అధ్యయన ఫలితాల జాబిత

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 1 | 1.1.1 | వివిధ సందర్భాలలో సొంత భాషలో సక్రమంగా కనీసం ఐదు నుండి ఆరు వాక్యాలు చెప్తారు/ సంభాషిస్తారు. | 2,7,11,17,23,27,33,37, 40,42,46,47,48,51,55, 58,61,62,65,66,67,72, 77,82,83,86 |
| 2 | 1.1.2 | అనుభవించిన సంఘటన సందర్భము గురించి అధిక వివరాలు తెలుసుకొనుటకు ఇతరులతో సంభాషిస్తారు. | 7,27,33,40,48,61,62, 66 |
| 3 | 1.1.3 | జరిగిన సంఘటనలు విషయాల గురించి అధిక వివరాలు తెలుసుకోవటానికి ఇతరులతో సంభాషిస్తారు. | 23, 25, 27, 33, 36, 42, 47, 65, 66, 83, |
| 4 | 1.2.1 | తరగతిలో వివిధ రకాల పాఠ్యాంశాలు చదివి అందులోని మౌలిక సంకల్పనలను చెప్తారు. | 42, 55, 58, 66, 73, |
| 5 | 1.2.2 | పాఠ్యాంశంలోని మౌలిక సంకల్పనలను విషయమును వాడుక భాషలో 6 నుంచి 8 వాక్యాలలో చెప్తారు. | 8, 11, 17, 36, 42, 46, 47, 49, 54, 59, 60, |
| 6 | 1.2.3 | పఠించిన సాహిత్యములోని సారాంశాన్ని చెప్తారు. | 11, 21, 30, 32, 36, 40, 56, 57, 66, |
| 7 | 1.3.1 | చూపించిన/ చూసిన వస్తువులు మరియు చిత్రాల గురించి 3 నుంచి 4 వాక్యాలలో విషయం వివరిస్తారు. | 49, 72, 78, |
| 8 | 1.3.2 | వివిధ కార్యక్రమాల సందర్భంగా సొంత భాషలో శుభాకాంక్షలు చెప్తారు. | 21, 82, |
| 9 | 1.3.3 | తరగతి స్థాయిలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతారు. | 8, 49, 56, 82, |
| 10 | 1.3.4 | వివిధ కార్యక్రమాల సందర్భంగా వివిధ విషయాలపై ఉపన్యసిస్తారు. | 8, 49, 56, 82, |
| 11 | 2.1.1 | పరిచిత, అపరిచిత అంశాలలోని సరళ పదాలు, సంయుక్తాక్షరాలతో కూడిన 3 నుంచి 5 వాక్యాలను తగిన వేగంతో, దోష రహితంగా చదువుతారు. | 14, 38, 43, 56, 66, |
| 12 | 2.1.2 | అంశాలను చదువుతున్నప్పుడు చిత్రము-పద దృశ్య చిత్రముల సంబంధాన్ని గుర్తించి అర్థాన్ని చెప్తారు. | 5, 6, 7, 13, 14, 24, 32, 44, 49, 52, 71, 72, |
| 13 | 2.1.3 | చదివిన, విన్న పాఠ్యాంశపు అర్థాన్ని సొంతమాటల్లో 1-2 వాక్యాలలో చెప్తారు. | 8, 17, 23, 28, 40, 48, 56, |
| 14 | 2.1.4 | అపరిచిత గద్య పాఠ్యాంశంలోని పదాలకు పరిచిత భాషలోని పర్యాయపదాలను చెబుతారు. | 19, 85, |
| 15 | 2.1.5 | పాఠ్యాంశ విషయానికి సంబంధించి అంచనా వేసి సొంతమాటలలో చెప్తారు. | 10, 17, 30, 33, 39, 40, 43, 47, 56, 65, 70, |
| 16 | 2.2.1 | పాఠ్యాంశాలు కాకుండా ఇతర అంశాలు (బాలసాహిత్యము, వార్తాపత్రికలలోని వార్తలు, సూచన ఫలకాలు) అవగాహనతో పఠించి పరిచిత, అపరిచిత పదాల పట్టికను తయారు చేస్తారు. | 24, 87 |
| 17 | 2.2.2 | భాగస్వామ్య పఠన కృత్యములో పాల్గొంటారు. | 1, 10, 39, 43, 57, 66, 70, |
| 18 | 2.2.3 | కథలు, కవితలు లేక ఇతర సాహిత్యంలోని అంశాన్ని అర్థం చేసుకొని అందులో తమకు తెలిసిన సొంత సమాచారాన్ని పొందుపరుస్తారు. | 43, 49, 69, |
| 19 | 3.1.1 | లేఖను నియమాల అనుసారం వ్యాక్య రచనా క్రమం అర్థం చేసుకుని వాక్యాలు తయారు చేస్తారు. | 11, 79, 80, |
| 20 | 3.1.2 | విద్యార్థి చదివిన పాఠంలోని సంఘటనల క్రమాన్ని సక్రమంగా వ్రాస్తారు. | 8, 10, 12, 18, 40, 42, 78, |

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 21 | 3.1.3 | అంశాలలోని శీర్షిక, ఉపశీర్షికలను గుర్తించి వ్రాస్తారు. | 35, 81, |
| 22 | 3.1.4 | సొంత అనుభవాలను క్రమబద్ధంగా అమర్చి వ్రాస్తారు. | 20, 27, 51, 54, |
| 23 | 3.2.1 | చదివిన పాఠ్యాంశంలోని విషయం గురించి 5 నుంచి 6 వాక్యాలు వ్రాస్తారు. | 25, 37, 42, 48, 49, 54, 56, 69, |
| 24 | 3.2.2 | ఇవ్వబడిన విషయానికి సంబంధించి సొంతమాటలలో సక్రమంగా 5 నుంచి 6 సులభమైన వాక్యాలు వ్రాస్తారు. | 2,13,37,41,43,47,48,57, 60, 62,69,70,77, 4, 6 |
| 25 | 3.3.1 | వివిధ నీతి వాక్యాలు, సుభాషితాల అనులేఖనం చేస్తారు. | 74, 88, |
| 26 | 3.3.2 | పద్య పాఠ్యాంశంలోని ప్రాస పదాలను వ్రాస్తారు. | 34, 41, 43, |
| 27 | 3.3.3 | సొంత అనుభవాలను వాడుక భాషలో ఐదు నుంచి ఆరు వాక్యాలలో వ్రాస్తారు. | 23, 30, 31, 43, 59, 60, 62, 66, 70, |
| 28 | 3.4.1 | పదాలలో మధ్య తగిన అంతరం ఉంచి విరామ చిహ్నాలతో వాక్యముల అనులేఖనం చేస్తారు. | 19, 84, |
| 29 | 3.4.2 | సరైన విరామ చిహ్నాలను ఉపయోగించి వాక్యలు వ్రాస్తారు. | 19, 30, 80, 84, |
| 30 | 3.4.3 | నామవాచకం, సర్వనామం, వచనములు, వాచకములను దృష్టిలో ఉంచుకొని వాక్యలు వ్రాస్తారు. | 3,17,29,34,37,38,41, 42, 46, 53, 63, 64, 79, 85, |
| 31 | 4.1.1 | ఒక పదానికి సమాన అర్థం గల మరొక పదం చెప్తారు. వ్రాస్తారు. | 69, 79 |
| 32 | 4.1.2 | ఒక పదానికి ఉండే వేరు వేరు అర్థాలను వెతుకుతారు. | 37, 38, 41, 69, |
| 33 | 4.1.3 | పద విస్తరణ చెప్తారు. | 9, 56, 83, 85, |
| 34 | 4.1.4 | సమూహక వాచకాలు మరియు పద సమూహానికి ఒక పదం వెతికి చెప్తారు. | 13, 29, 69, 73, 87, |
| 35 | 4.2.1 | వివిధ సందర్భాలలో మరియు చిత్రముల వర్ణన చేయుటకు తగిన పదాలను ఊహిస్తారు. | 4, 23, 33, 38, 48, 52, 58, 59, 61, 68, |
| 36 | 4.2.2 | భాష, చిత్ర క్రీడలు ఆడుతున్నప్పుడు కొత్త పదాలను ఉపయోగిస్తారు (ఉదాహరణ: పద తోరణాలు, పదప్రహేళికలు ఒకే అక్షరం నుండి ప్రారంభమయ్యే పదాలు మొదలగునవి.) | 12, 30, 34, 51, 52, 79, 88, |
| 37 | 4.3.1 | అభంగాలు, భక్తి పాటలు, ఓవీలలోని పంక్తులు చదివి అందులోని అపరిచిత పదాల అర్థం చెప్తారు. | 86, 87, 88 |
| 38 | 4.3.2 | వివిధ జానపద సాహిత్యంలోని భక్తి పాటలు, జానపద గేయాలు , జానపద కథలు మొదలగు వాటిలోని అపరిచిత పదాలను సంగ్రహం చెప్తారు. | 86, 88 |
| 39 | 5.1.1 | పాఠశాల గ్రంథాలయం, సార్వజనిక గ్రంథాలయం సందర్శించి గ్రంథాలయంతో పరిచయం చేసుకుంటారు. | 44, 45, 46 |
| 40 | 5.1.2 | పాఠశాల గ్రంథాలయము నుండి పుస్తకాలు తీసుకొని నియమిత కాలంలో పఠనం చేస్తారు. | 8, 44, |
| 41 | 5.1.3 | తమ ఇష్టానికి అనుగుణంగా వివిధ కథలు, పాటల పుస్తకాలు వెతుకుతారు మరియు చదువుతారు. | 8, 46 |
| 42 | 5.2.1 | ముఖ చిత్రం, వెనుక అట్ట శీర్షికలను పరిశీలించి వాటి గురించి చర్చలో పాల్గొంటారు. | 33, 44, 46, 62, |
| 43 | 5.3.1 | వార్తాపత్రికలలోని ఛాయాచిత్రాలు చూచి వార్తల గురించి చెప్తారు. | 34, 81, |
| 44 | 5.3.2 | వార్తాపత్రికలలోని ముఖ్యాంశాలను పఠిస్తారు. | 34, 81, |

# విషయ సూచిక


భాగం -1

1. భరతమాత బిడ్డలం ........................ 1
● పిల్లలు-పిచ్చుకలు (చిత్రకథ).............. 4
2. సమయస్ఫూర్తి .............................. 5
3. గొలుసు పాట .............................. 10
4. ఓ ఈగ కథ.................................. 14
 - కీ.శే. పెండెం జగదీశ్వర్
● నా పరిచయం .............................. 20
5. స్వాతంత్ర్య దినోత్సవం .................. 21

భాగం -2

6. చిలిపి చిన్నా................................. 25
7. చదువు ...................................... 32
 - శ్రీ. బెహరా ఉమామహేశ్వర రావు
● కథ చదువుతా. పేరు పెడతా............ 35
8. చీమ చేసిన మేలు........................... 36
 - శ్రీ మా. శ్రీ. రాజు
9. మొక్కతో చెలిమి. .......................... 39
 - శ్రీ రావిపల్లి వాసుదేవరావు
● చిట్టిపాప - చిన్ని మొలక.................. 43
 - కీ.శే. గిడుగు రాజేశ్వరరావు రావు
10. పాఠశాల గ్రంథాలయ సందర్శనం ....... 44

భాగం -3

11. యుక్తి........................................ 47
 - శ్రీ కవుల ఆజంనేయ శర్మ
12. సముద్ర నేస్తాలు (నాటిక ) .............. 49
13. ముందు చూపు ............................. 54
 - కీ.శే. పుట్టగుంట సురేష్ కుమార్
14. ఆటలంటే మాకిష్టం ...................... 57
 - శ్రీ కయ్యూరు బాలసుబ్రమణ్యం
● మూడు కాళ్ల పరుగు ...................... 60
15. బహుమతి.................................. 61
● రోడ్డు నియమాలు పాటిస్తాం ............ 64
● నా మొదటి జాబు ......................... 65
16. ఋతువులు ................................ 66

భాగం -4

17. అందం...................................... 71
 - కీ.శే. రెడ్డి రాఘవయ్య
18. తిమ్మప్ప - మామిడి టెంక................ 75
 - శ్రీ వడ్డేపల్లి వేంకటేష్
● వార్తా పత్రిక .............................. 81
19. గేయ ప్రదర్శన ............................ 82
20. నీతి పద్యములు........................... 86

# 1 భరతమాత బిడ్డలం

- రాగయుక్తంగా అభినయంతో పాడుదాం.

భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం
మాతృదేశ గౌరవం
కాపాడే ధీరులం
శాంతి కోరు పాపలం
సమత పెంచు బాలలం
వేష భాష లేవైనా
ప్రాంతాలు వేరైనా
మనం భారతీయులం
భరతమాత బిడ్డలం



దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్

  

# ఇవి చేద్దాం

  

- **మాట్లాడుకుందాం.**

1. మన దేశం పేరేమి?
2. మీకు తెలిసిన భాషల పేర్లు చెప్పండి.
3. మీకు వచ్చిన దేశభక్తి గేయం పాడండి.

- **గేయంలోని ప్రాస పదాలు రాస్తా.**

| | |
|---|---|
| వీరులం | ............................................ |
| పాపలం | ............................................ |

- **గేయాన్ని సరైన పదంతో పూరిస్తా.**

(వీరులం, దేశ, మాత, పెంచు)

1. భారతీయ ..................................
2. భరత .............................. బిడ్డలం
3. మాతృ .............................. గౌరవం
4. సమత .............................. బాలలం.

- **జెండా బొమ్మ గీద్దాం. రంగులు వేద్దాం.**



**విద్యార్థి సూచన :** వేరు వేరు ప్రాంతాల వేషభూషణాలు ధరించండి. పాఠశాల సాంస్కృతిక దినోత్సవం నాడు ఒక చిరునాటికను ప్రదర్శించండి. పాఠశాల గ్రంథాలయంలో దేశభక్తి గేయాలు చదవండి.



## భాషను గురించి తెలుసుకుందాం.

- **ఒకటి అయితే జింక. ఒకటి కన్నా ఎక్కువైతే జింకలు.**
  ఈ విధంగా కింది పట్టికను పూరించండి.

| ఒకటి | ఒకటి కంటే ఎక్కువ |
|---|---|
| ఉదా:  కుక్క |  కుక్కలు |
|  చేప |  ............. |
|  ............. |  ఎలుకలు |
|  ఆకు |  ............. |

**ఒక** వస్తువు, మనిషి, జంతువు లేదా పక్షిని తెలియజేయునది **ఏక వచనము.**

**రెండు** లేక **రెండు కంటే ఎక్కువను** తెలియజేయునది **బహువచనము.**



# పిల్లలు-పిచ్చుకలు (చిత్రకథ)

పిల్లలకు అమ్మమ్మ మరమరాలు ఇచ్చింది. చొక్కాల మీదున్న పిచ్చుకలు అవి చూసి ....
(తర్వాత కథ చెప్పండి.)



# 2 సమయస్ఫూర్తి

(మహారాజు శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానంలో ఎనిమిది మంది గొప్ప కవులు ఉండేవారు. వారిలో పాండిత్యంలోనూ సమయస్ఫూర్తిలోను పేరుగాంచిన తెనాలి రామలింగ కవి ఒకరు. ఒకరోజు శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానానికి భూషయ్య అనే ఒక ఉద్దండ పండితుడు వచ్చాడు. కవులను పండితులను ఆదరించే శ్రీకృష్ణ దేవరాయలు అతనిని గౌరవంగా స్వాగతించారు.)







భూషయ్య పండితుడు ...వివిధ భాషలలో మాట్లాడుతూ తన పాండిత్యాన్ని ప్రదర్శించాడు.




మహారాజు గారి ముందు గర్వంగా సవాలు విసిరిన అతనిని చూచి అందరూ ఆశ్చర్యపోయారు. మహారాజు కవులందరి వైపు చూశారు.









ఎంత ఆలోచించినా భూషయ్య పండితునికి అదేమిటో అస్సలు తెలియలేదు. రెండురోజుల సమయమివ్వమని మహారాజును అడిగాడు.

మూడవరోజు సభలో అందరూ భుషయ్య పండితుని కొరకు ఎదురు చూస్తూ ఉన్నారు. ఇంతలో భటులు వచ్చి అతడు నిన్నటి రాత్రే రాజ్యాన్ని వదిలి వెళ్ళిపోయినట్లు చెప్పారు. సభలోని వారందరూ హమ్మయ్య అనుకుని అర్థం ఏమిటో వివరించండి. మాకు కూడా తెలియలేదు అన్నారు. అప్పుడు రామలింగ కవి నవ్వుతూ.....




ఒకరోజు ఎలుక ఒకటి గుడిసె మీదకు పాకిన గుమ్మడి తీగకున్న గుమ్మడికాయ తొడిమను ''పుటుక్కున'' కొరకటం చూశాను.

దానితో ఆ గుమ్మడికాయ కాస్తా తొడిమ నుండి ఊడింది.






అలా గుడిశె మీదనుండి
గుమ్మడికాయ 'జరజర' జారింది.




అలా జారిన గుమ్మడి డుబుక్కున నేల మీద పడింది. ఆ శబ్దానికి చూరు కింద ఉన్న మేక భయపడి 'మే' అని అరిచింది.




ఈ మొత్తం కథను 'పుటుక్కు జరజర డుబుక్కు మే' అని క్లుప్తంగా చెప్పాను మహారాజా అన్నాడు. అది విని మహారాజుతోపాటు అందరూ పకపకా నవ్వారు.





## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1. మీకు తెలిసిన కొంతమంది రాజుల పేర్లు చెప్పండి.
2. రాజుల కథలు విన్నారా? టీ.వీ.లో రాజుల సినిమాలు చూశారా?
3. మీ పాఠశాల గ్రంథాలయంలో 'తెనాలి రామలింగకవి కథలు' చదవండి. స్నేహితులకు చెప్పండి.

- **అర్థాలు తెలుసుకుంటా. సొంతవాక్యాల్లో రాస్తా.**

ఉద్దండుడు = గొప్పవాడు, ఘటికుడు; సమయస్ఫూర్తి=సమయానికి తగిన ఆలోచన తట్టుట; పాండిత్యం = కవిత్వము.



- **ఆలోచించండి- చెప్పండి - రాయండి.**

1. ఈ కథలోని రాజు పేరు ఏమిటి?
2. తెనాలి రామలింగడు ఎటువంటి కవి?
3. రాజు గారి ఆస్థానానికి వచ్చిన పండితుని పేరేమి?
4. ఆస్థానానికి వచ్చిన పండితుడు రాజును ఏమి కోరెను?
5. ఎలుక దేనిని కొరికింది?
6. ''పుటుక్కు జరజర డుబుక్కు మే'' అర్థం చెప్పండి.



- **పాఠ్యభాగం ఆధారంగా క్రింది వాక్యాలు క్రమంలో పెట్టి రాయండి.**

1. ప్రభువుల వారు మన్నించాలి.
2. మేక భయపడి మే అని అరచింది.
3. పండితవర్యా! ఆసీనులుకండి.
4. గుమ్మడికాయ కాస్తా గుడిసె పైనుండి జరజర జారింది.



- **క్రింది వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.**

1. పాండిత్యంలో గెలవ గలవారు ఈ ఆస్థానంలో ఉన్నారా?
2. పుటుక్కు జరజర డుబుక్కు మే.
3. ప్రభువుల వారు మన్నించాలి. ఇందులో ఏమీ గొప్ప విశేషం లేదు.



- తెనాలి రాముని కథలు, అక్బర్ బీర్బల్ కథలు మరికొన్నింటిని మీ పెద్దలనడిగి తెలుసుకోండి. టీ.వి., అంతర్జాలంలో చూపమనండి.

- మీ పాఠశాల వార్షికోత్సవం రోజున ఈ పాఠ్యభాగాన్ని తగిన వేషధారణతో నాటకీకరణం చేయండి.

## భాషను గురించి తెలుసుకుందాం.

ధ్వనిని తెలియజేసే పదాలను ధ్వన్యనుకరణ పదాలు అంటారు. అంటే ఏదైనా జంతువు, పక్షి అరుపు, చలనాన్ని అనుకరిస్తూ చెప్పే పదాలు లేదా వస్తువులు చేసే శబ్దాలను సూచించే పదాలను ధ్వన్యనుకరణ పదాలు అంటారు. ఇప్పుడు చిత్రాలు చూడండి. ధ్వన్యనుకరణ పదాలు రాయండి.









టిక్ టిక్



గల గల



















# 3 గొలుసు పాట

- విందాం. వంతులవారిగా అభినయంతో పాడుదాం.



ఆవూ! ఆవూ! ఏమిస్తావ్?

కడివెడు పాలు నేనిస్తా!



పాలూ! పాలూ ! ఏమిస్తావ్ ?

గడ్డ పెరుగు నేనిస్తా!

పెరుగూ! పెరుగూ ! ఏమిస్తావ్ ?



ముద్ద వెన్నా నేనిస్తా!

వెన్నా! వెన్నా! ఏమిస్తావ్ ?

కమ్మని నెయ్యి నేనిస్తా!



నెయ్యీ! నెయ్యీ! ఏమిస్తావ్ ?

బుద్ధి బలమూ నేనిస్తా!



## ఇవి చేద్దాం



● **మాట్లాడుకుందాం.**

1. గొలుసు పాట నీకు నచ్చిందా ?
2. మొదటి చిత్రాన్ని వర్ణించండి.
3. నీవు ఎప్పుడైనా పెరుగు చిలికి వెన్న తీయడం చూశావా ?
4. నీకు గడ్డ పెరుగు అంటే ఇష్టమా?

● **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. ఆవు ఏమి ఇస్తుంది?
2. గడ్డ పెరుగు దేని నుండి వస్తుంది?
3. పెరుగు నుండి ఏమి వస్తుంది?
4. బుద్ధి బలము ఎవరు ఇస్తారు?

● **కింది సంఖ్యలలో ఇవ్వబడిన పదాలతో ప్రశ్నలకు జవాబులు రాస్తా.**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| కడివెడు | పెరుగు | ముద్ద | కమ్మని | బుద్ధి | పాలు |

| 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|
| నెయ్యి | గడ్డ | వెన్న | బలము | నేనిస్తా |

ఉదా:ఆవు ఏమిస్తానన్నది ? 1, 6, 11: కడివెడు పాలు నేనిస్తా

నెయ్యి ఏమిస్తానన్నది ? 5, 10, 11 :..............................

పాలు ఏమిస్తానన్నది ? 8, 2, 11:..................................

వెన్న ఏమిస్తానన్నది? 4, 7, 11:..................................

పెరుగు ఏమిస్తానన్నది? 3, 9, 11:...............................



- గేయంలో వచ్చిన పదాలను వెదికి వలయం చుట్టండి - రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| క | బ | క | పె | రు | గు |
| డి | ల | ఆ | వు | ని | బు |
| వె | ము | మ | పా | గో | ద్ధి |
| డు | పు | న్న | లు | వు | ట |
| మి | నె | య్యి | క | మ్మ | ని |
| వె | న్న | కొ | వి | గ | డ్డ |

ఉదా: పెరుగు

- పాలనుంచి నెయ్యి ఎలా వస్తుందో రాస్తా

తోడు వెయ్యాలి

## ● ఆట ఆడుదాం - పదాల అంత్యాక్షరి ●

ఒకరు ఒక పదం చెప్పి పక్కవారి చేతిని తట్టాలి, వారు ఆ పదంలోని చివరి అక్షరంతో మరొక పదం చెబుతూ ఆ పక్కవారి చేతిని తట్టాలి. ఇలా చివరి అక్షరంతో ఒకరి తర్వాత ఒకరు పదాలు చెబుతూ ఆటను కొనసాగించాలి.



ఉదా: చేప → పలక → కలప → పనస → సగము

- **పాఠంలో వచ్చిన పదాలకు ఇచ్చిన పదాలలోని సరియైన ప్రాసపదం రాయండి.**

(కాలు, పొయ్యి, నురుగు, కలము, కన్న, గోవు)

ఉదా: పెరుగు - నురుగు

1. పాలు ....................
2. నెయ్యి ....................
3. వెన్న ....................
4. బలము ....................
5. ఆవు ....................

- **గొలుసు చిత్రాలను గమనించండి. చెప్పండి.**








- **సమూహవాచకాలు గురించి తెలుసుకుంటా.**



పక్షుల గుంపు - పక్షుల సమూహాన్ని పక్షుల గుంపు అంటారు.



అరటి అత్తము - గుత్తిలాగా కలిసి ఉన్న కొన్ని అరటిపండ్లు.



తాళంచెవుల గుత్తి - చాలా తాళంచెవులను కలిపి కట్టిన దానిని తాళంచెవుల గుత్తి అంటారు.

మనుష్యులు, జంతువులు, పక్షులు, వస్తువులు మొదలగు వాటి సమూహాల పదాలను తెలియజేసే పదాలు **సమూహవాచకాలు** అంటారు.

# 4 ఓ ఈగ కథ











● గమ్మత్తైన ఈగ కథను చదువుదాం. ఆనందిద్దాం.

ఒక ఈగ ఇల్లు అలుకుతూ తన పేరు మరచిపోయింది. ఎంత ప్రయత్నించినా గుర్తుకు రాలేదు. అయ్యో! ఇప్పుడేమి చేసేది ఎవరిని అడిగేది? అని ఆలోచిస్తూ ఎగురుతూ వెళుతుండింది. అప్పుడు దానికి గుడిసెముందు పేదరాశి పెద్దమ్మ కనబడింది.

"పెద్దమ్మా! పెద్దమ్మా ! నా పేరు మరచిపోయాను. నా పేరు ఏమిటో చెప్పవా?" ఏమోనమ్మా! నాకు తెలియదు. ఎందుకైనా మంచిది నా కొడుకును అడిగి చూడు! అతనికి తెలిసి ఉండవచ్చు! అదిగో ఆ చెట్టుకింద కూర్చున్నాడు అతనిని అడుగు.

"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకా! నా పేరు ఏమిటి? నాకు తెలియదు! నేను పెంచిన ఆ చెట్టును అడిగి చూడు!

"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టూ! నా పేరేమిటి?" "నాకు తెలియదు!. నా మీద నివసించే పక్షులనడుగు!".

"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు

పెంచిన చెట్టు మీది పక్షులారా! నా పేరేమిటో మీరైనా చెప్పండి!" "మాకు తెలియదు! మేము తాగిన నీళ్ళను అడిగిచూడు!".



"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టు! చెట్టు మీద పక్షులు! పక్షులు తాగిన నీళ్ళూ! నా పేరేమిటి?". "మాకేం తెలుసు! మాలో ఉన్న చేపలనడిగి చూడు! వాటికి తెలుసేమో!".



"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టు! చెట్టు మీద పక్షులు! పక్షులు తాగిన నీళ్ళు! నీళ్ళ లోని చేపల్లారా! నా పేరేమిటో చెప్పండి!" మాకేం తెలుసు! మమ్మల్ని పట్టే జాలరినడుగు.



"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టు! చెట్టు మీద పక్షులు! పక్షులు తాగిన నీళ్ళు! నీళ్ళలోని చేపలు! చేపలు పట్టే జాలరి! నా పేరేమిటో నువ్వైనా చెప్పగలవా?" "నాకు తెలియదు! చేపలు వండిన అక్కను అడిగి చూడు! తనకేమైనా తెలిసేమో!"



"పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టు! చెట్టు మీద పక్షులు! పక్షులు తాగిన నీళ్ళు! నీళ్ళలోని చేపలు! చేపలు పట్టే జాలరి! చేపల్ని వండే అక్కా! నా పేరేమిటో చెప్పవా!"

“నాకు తెలియదు! బహుశా చేపల్ని తినే రాజుకు తెలిసుండాలి! అతనిని అడిగి చూడు!



“పేదరాశి పెద్దమ్మ! పెద్దమ్మ కొడుకు! కొడుకు పెంచిన చెట్టు! చెట్టు మీద పక్షులు! పక్షులు తాగిన నీళ్ళు! నీళ్ళలోని చేపలు! చేపలు పట్టే జాలరి! చేపల్ని వండే అక్కా! చేపల్నితినే రాజా! నా పేరేమిటో మీరైనాచెప్పగలరా?”. “నీ పేరేమిటో నాకు తెలియదుగానీ నా కొడుకు యువరాజును అడిగి చూడు. అతనికేమైనా తెలుసేమో”.



అంతలోనే చిన్ని యువరాజు అంతఃపురం నుండి ఈ.... ఈ..... ఈ...... అని ఏడ్చుకుంటూ రాజు దగ్గరికి వచ్చాడు. అది వినగానే ఈగకు టక్కున ఈ.... ఈ..... ఈగ తన పేరు గుర్తుకు వచ్చింది. సంతోషంతో రెక్కలు విప్పి ప్రతిఒక్కరికి ధన్యవాదాలు చెబుతూ ఎగిరి పోయింది.




ఇక కథ కంచికి మనం ఇంటికి.





## ఇవి చేద్దాం



### ● మాట్లాడుకుందాం.

1. మరిచిపోవడం అంటే ఏమిటో చెప్పండి.
2. ఎప్పుడైనా నీ పాఠశాల సంచిని సర్దుకుంటూ ఏదైనా పెట్టుకోవడం మరిచావా?
3. నీ వస్తువు ఏదైనా మరిచినచో ఎవరిని అడుగుతావు?

### ● ఆలోచించండి - చెప్పండి - రాయండి.

1. ఈగ ఏం చేస్తూ తన పేరు మరచిపోయింది ?
2. ఈగ తన పేరును గుర్తు చేసుకోడానికి ముందుగా ఎవరి దగ్గరికి వెళ్ళింది?
3. చివరికి ఈగకు తన పేరు ఎలా గుర్తుకు వచ్చింది?

### ● ఎవరు? ఎవరితో అన్నారో చెప్పండి. రాయండి.

1. "నాకు తెలియదు నా మీద నివసించే పక్షులనడుగు."
2. "మాకేం తెలుసు మమ్మల్ని పట్టే జాలరిని అడుగు."
3. "నా కొడుకు చిన్ని యువరాజును అడిగి చూడు."



### ● ఈగ కథను సొంతమాటల్లో కుటుంబ సభ్యులకు చెప్పండి.

### ● వచనాలను నేర్చుకుంటూ - రాస్తా.

ఒకటి అయితే చెట్టు. రెండు లేదా అంతకన్నా ఎక్కువ అయితే చెట్లు.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| అట్టు | అట్లు |
| మెట్టు | ................ |
| ................ | పండ్లు |
| గుడ్డు | ................ |

- **క్రింది పరిచ్ఛేదము చదువుదాం. గీతగీసిన పదాలకు వ్యతిరేక పదాలు తెలుసుకుందాం - కింది పట్టికలో రాద్దాం.**

ఒక అడవిలో చాలా జంతువులు ఉన్నాయి. అందులో పెద్ద ఏనుగు ఉంది. దాని వెంట చిన్న ఏనుగు పిల్ల తిరుగుతుండేది. పెద్ద ఏనుగు పొడవుగా ఉన్న చెట్ల రెమ్మలు విరిచి తినేది. పిల్ల ఏనుగు పొట్టి చెట్ల పొదల ఆకులు తినేది. చెట్లకు కాసిన పండ్లను పైన ఉండే కోతులు తినేవి. అవి కింద వున్న జింకలకు కొన్ని పండ్లను తెంపివేసేవి. అక్కడ ఒక కొలను ఉండేది. కొలను లోపల చేపలు ఈదుతూ ఉండేవి. బయట ఒడ్డున కప్పలు గెంతుతూ ఉండేవి. అడవిలోని జంతువులు అన్నీ కలిసిమెలిసి ఉండేవి.



| ఉదా: పెద్ద | చిన్న |
|---|---|
| | |
| | |
| | |
| | |




- తన పేరును మర్చిపోయిన ఈగ తన పేరు తెలుసుకోవడానికి ఎవరెవరి దగ్గరకు వెళ్ళింది. వారి పేర్లు పాఠంలో ఉన్న విధంగా వరుసలో రాయండి.





## ● చదువుతా- తెలుసుకుంటా.

కింది పరిచ్ఛేదాన్ని చదవండి. కింది ప్రశ్నలకు సరియైన జవాబు అక్షరాన్ని గడిలో గుర్తించండి.

అడవిలో మేతకొరకై ఒక ఆవులమంద వెళ్ళింది. మందలోని ఒక ఆవు గడ్డి మేస్తూ ముందుకు పోయింది. కొంత సమయం తరువాత అటుఇటు చూడగా తన మందలోని ఏ ఆవూ కనబడలేదు. దారి తప్పిపోయానని దిగులుగా దిక్కులు చూస్తుండింది. అప్పుడు అటుగా వచ్చిన ఒక జింకపిల్ల ఆవును చూచింది. దారి మర్చిపోయావా? అని ఆవును అడిగింది. అవును అన్నది ఆవు. దిగులు పడకు నాకు ఈ అడవి అంతా తెలుసు. రా! నీకు చూపిస్తానని తీసుకెళ్ళింది. కొంత దూరం నడిచిన తర్వాత ఆవుకు తన తోటి ఆవులమంద కనిపించింది. ఆవు సంతోషంగా తన నేస్తాలను కలుసుకుంది. జింకపిల్లకు ధన్యవాదాలు చెప్పింది.

**నీతి : ఎంత పెద్దవారికైనా చిన్నవారు సాయపడవచ్చును.**

### ప్రశ్నలు

**1) అడవిలో మేత కొరకు ఎవరు వెళ్ళారు?**

అ) మేకల మంద  ఆ) జింకల మంద  ఇ) ఆవులమంద  ఈ) పులుల మంద  [ ]

**2) జింక పిల్ల ఎవరిని చూచింది?**

అ) సింహాన్ని  ఆ) పులిని  ఇ) ఏనుగును  ఈ) ఆవును  [ ]

**3) ఆవు ఎవరికి ధన్యవాదాలు చెప్పింది.**

అ) జింకకు  ఆ) ఆవుకు  ఇ) సింహానికి  ఈ) పులికి  [ ]

| ప్రశ్న సంఖ్య | జవాబులు | | | |
|---|---|---|---|---|
| | అ | ఆ | ఇ | ఈ |
| 1 | ○ | ○ | ● | ○ |
| 2 | ○ | ○ | ○ | ○ |
| 3 | ○ | ○ | ○ | ○ |

- పై పరిచ్ఛేదాన్ని పదాల మధ్య అంతరం, విరామ చిహ్నాలను పాటిస్తూ నోటుపుస్తకంలో అనులేఖనం చేయండి.
- పై పరిచ్ఛేదంలోని మేత , మంద , అడవి , నేస్తాలు పదాలకు పర్యాయపదాలు చెప్పండి.

# నా పరిచయం




**విద్యార్థి సూచన:** చిత్రంలోని అమ్మాయి పరిచయం ఊహించి రాయండి. మీరుకూడా చిత్రాలలో మీ పరిచయం రాయండి.

# 5 స్వాతంత్ర్య దినోత్సవం

[పడక్కుర్చీలో కూర్చున్న తాతయ్య దగ్గరకు అతని మనుమడు ప్రభాకర్ వాళ్ళ స్నేహితులతో కలసి పరుగు పరుగున వచ్చారు]



**తాతయ్య :** ఏమిట్రా అంతా కూడగట్టుకుని వచ్చారు. ఏంటి విషయం?

**ప్రభాకర్ :** తాతయ్యా! రేపు స్వాతంత్ర్యదినోత్సవం కదా! మా పాఠశాలలో ప్రశ్న మంజూష (క్విజ్) కార్యక్రమం జరుపుతారు.

**అంకిత :** మమ్మల్ని జట్లుగా చేస్తారట. వారు అడిగిన ప్రశ్నలకు ఏ జట్టు వారు ఎక్కువ సరియైన సమాధానాలు చెప్తారో వారు గెలిచినట్లుగా ప్రకటిస్తారట.

**పీటర్ :** బహుమతులు కూడా ఇస్తారట తాతయ్యా!

**తాతయ్య :** ఓ !అలాగా! అయితే మీకేం కావాలి?

**అమీర్ :** మాకు స్వాతంత్ర్య దినోత్సవం గురించి చెప్పండి తాతయ్యా!

తాతయ్య : అలాగే చెబుతాను. కూర్చోండి. పూర్వం మన దేశాన్ని దాదాపుగా 200 సంవత్సరాలు బ్రిటిష్ వారు పరిపాలించారు. వారి పాలనలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. మన దేశం వారి పాలన నుండి విముక్తి పొందటానికి ఎందరో మహానుభావులు కృషి చేశారు. కొందరు తమ ప్రాణాలను కూడా లెక్క చేయక పోరాటం చేశారు.

మయూరి : మరి ప్రజల సమస్యలు తీరాయా తాతయ్యా?

తాతయ్య : మనకు స్వాతంత్ర్యం వచ్చాక తీరాయి?

గురుప్రీత్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది తాతయ్యా!

తాతయ్య : 1947 వ సంవత్సరము ఆగస్టు 15వ తేదీన మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఆనాటి నుండి మనమందరము ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటాము. ఇది జాతీయ పండుగ.

రెక్స్ : తాతయ్యా! జాతీయ పండుగ అంటే ఏమిటి?

తాతయ్య : జాతీయపండుగ అంటే దేశవ్యాప్తంగా జరుపుకునే ప్రజావేడుక.

పీటర్ : ఈ పండుగను ఎలా జరుపుకుంటారు తాతయ్యా.

తాతయ్య : మన దేశ ప్రధానమంత్రి మన దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేస్తారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలలో, కళాశాలలలో మన జాతీయ జెండా ఎగురవేస్తారు. అంతే కాదు 'హర్ ఘర్' తిరంగా అంటే ప్రతి ఇంట మూడు రంగుల జెండా అనే విధంగా ఇంటింటా జాతీయ పతాకాన్ని పెడతారు.

స్వాతంత్ర్యం కొరకు పాటుపడిన జాతీయ నాయకులైన మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాస్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, డా. అనిబిసెంట్, సరోజినీ నాయుడు వంటి అనేక జాతీయ నాయకులను గుర్తు చేసుకుంటారు.

సచిన్ : స్వాతంత్ర్యం రావడం వలన మనకు ఏమి లభించింది?

తాతయ్య : స్వాతంత్ర్యం వలన మనకు ఎంతో విలువైన స్వేచ్ఛ, సమానత్వం లభించాయి. మనం పొందిన స్వేచ్ఛను గౌరవించాలి. దేశాభివృద్ధిలో మనమంతా భాగస్వాములం కావాలి. దేశ ప్రగతిని సాధించాలి.

పిల్లలందరు : (నిలబడి) జైహింద్!

తాతయ్య : ముందుగా మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

పిల్లలందరు : మీకు కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తాతయ్య.

విద్యార్థి సూచన : రేపటి దినం ప్రచురింపబడే వార్తాపత్రికలో స్వాతంత్ర్య దినోత్సవ విశేషాలు మరియు చిత్రపటాలు సేకరించండి.



# ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1. నీవు ఏమైనా కొత్త విషయాలు తెలుసుకోవాలంటే ఇంట్లో ఎవరిని అడుగుతావు?
2. ఈ పాఠంలోని సంభాషణ ఎవరెవరి మధ్య జరిగింది?
3. మన దేశాన్ని బ్రిటిష్ వారు ఎన్ని సంవత్సరాలు పరిపాలించారు?



- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది?
2. జాతీయ పండుగ అంటే ఏమిటి.?
3. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధానమంత్రి జాతీయ జెండాను ఎక్కడ ఎగురవేస్తారు?
4. స్వాతంత్ర్యం కోసం పాటుపడిన కొందరు జాతీయ నాయకుల పేర్లు చెప్పండి.
5. మీకు వచ్చిన ఒక దేశభక్తి గేయాన్ని పాడండి.

- **ఖాళీలను సరైన పదంతో పూరిస్తా.**

( స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, ఢిల్లీ, సమానత్వం)

1. స్వాతంత్ర్యం వలన మనకు .............................., .......................... లభించాయి.
2. మనకు 1947 ఆగస్టు 15 వ తేదీన ................................ లభించింది.

- **క్రింది జాతీయ నాయకుల చిత్రాలను గమనించండి. పేర్లను చదవండి. వారి గురించి తెలుసుకోండి.**



రాణి లక్ష్మీబాయి



మహాత్మా గాంధీ



బాలగంగాధర్ తిలక్

- సూచనాఫలకాన్ని చదువుతా. పరిచిత, అపరిచిత పదాల పట్టిక తయారు చేస్తా.







- **అక్షరంతో నామవాచకాల ఆట ఆడదాం.**

విద్యార్థులను రెండు జట్లుగా చేయండి. ఒక జట్టు ఇంకో జట్టు వారికి ఏదైనా ఒక అక్షరం ఇవ్వాలి. ఆ అక్షర గుణింతంతో రెండు నిమిషాల్లో పట్టికను పూరించాలి.

ఏ జట్టు అన్నీ పూరిస్తే ఆ జట్టును విజేతగా ప్రకటించాలి.



| మనిషి పేరు | ఊరి పేరు | పక్షి/జంతువు పేరు | వస్తువు పేరు | మనిషి పేరు | ఊరి పేరు | పక్షి/జంతువు పేరు | వస్తువు పేరు |
|---|---|---|---|---|---|---|---|
| అనిత | అద్దంకి | అడవి దున్న | అద్దం | | | | |

నామం అంటే పేరు. ఇలా మనుషుల, స్థలాల, ప్రాణుల, వస్తువుల పేర్లను తెలియజేయు పదాలను **నామవాచకాలు** అంటారు.

# 6 చిలిపి చిన్నా

లేవరా చిన్నా! ఎప్పటినుండి లేపుతున్నాను. అందుకే రాత్రుళ్ళు త్వరగా పడుకోమనేది. రోజులాగే అమ్మ నిద్ర లేపుతున్నది. చిన్నా మాత్రం తనకెంతో ఇష్టమైన కుందేలు బొమ్మను గుండెలకు అదుముకుని నిద్రపోతున్నాడు. చివరికి బద్ధకంగా లేచి కూర్చున్నాడు. ఒకసారి ఒళ్లు విరుచుకొని తన కుందేలు బొమ్మను మాత్రం ఒబ్బిడిగా పెట్టాడు. కప్పుకున్న దుప్పటిని కాళ్లతో తన్నేసి కింద పడేశాడు. దానిమీద నుంచి నడుచుకుంటూ బాత్రూంలోకి వెళ్ళ బోయాడు. అనుకోకుండా తన పడక గది కిటికీలో నుంచి బయటికి చూశాడు. ఇంకేముంది తన వస్తువులన్నిటికీ కాళ్లు మొలిచి నడుచుకుంటూ ఇల్లు విడిచి వెళ్లిపోతున్నాయి.బూట్లు, మేజోళ్ళు, దువ్వెన, పేస్టు, బ్రష్ చివరికి దిండు, దుప్పటి కూడా. చిన్నా పరుగు పరుగున వాటి చెంతకు వెళ్ళాడు.

**చిన్నా** : మీరంతా ఎందుకు వెళ్ళిపోతున్నారు?

**బ్రష్** : పొద్దున లేవగానే నన్ను వాడుకుంటావు. తర్వాత సరిగ్గా కడగనైనా కడగకుండా విసిరేస్తావు. అందుకే నిన్ను వదిలి వెళ్ళిపోతున్నా.

**పేస్ట్** : నా మూతను తీసి పడేస్తావ్. బ్రష్ మీద వేసుకున్నాక నన్ను కూడా ఓ మూలకు పారేస్తావు. నేను ఎండిపోతానన్న ఆలోచన కూడా నీకు ఉండదు. అందుకే విసుగు వచ్చి నీ స్నేహం చాలని పోతున్నా.

**దువ్వెన** : నాతో చక్కగా దువ్వుకొని చక్కగా ముస్తాబవుతావు. తర్వాత నాలో ఇరుక్కున్న వెంట్రుకలను శుభ్రం చేయకుండా వదిలేస్తావు. నీ బాధ పడలేక వెళ్ళిపోతున్నా.



**బట్టలు** : మమ్ములను తొడుక్కుని దర్జాగా

తిరిగి వస్తావ్. తరువాత తిరగా మరగా విప్పేసి ఏ కుర్చీమీదో, నేల మీదో కాళ్లతో విసిరేస్తావు. మా మీద నుంచే నడుచుకుంటూ వెళ్తావు. ఈ తిప్పలు పడలేకున్నాం.

(వీరి ఫిర్యాదులన్నీ విన్న చిన్నా బూట్లను, మేజోళ్లను పలకరించాడు.)

చిన్నా : ఏంటీ మీకు కూడా నా మీద కోపమేనా?

బూట్లుమేజోళ్ళూ : అవును మరి. మమ్మల్ని ఎంత చులకనగా చూస్తావు? మంచి దారిని వదిలిపెట్టి బురద నీళ్లలో గెంతుకుంటూ పోతావు. ఇంటికి వెళ్ళగానే గుమ్మంలోనే విప్పి పడేస్తావు. చూడు మేము ఎలా వాసన వస్తున్నామో. ఎప్పుడైనా మమ్ములను ఉతికావా?

(చిన్నా నిస్సహాయంగా మిగతా వస్తువుల వైపు చూస్తాడు.)

ఇలాగే చేతి రుమాలు, రబ్బరు, సబ్బు, కొబ్బరినూనె, పౌడర్ డబ్బా, టోపీ మొదలైనవన్నీ ఫిర్యాదు చేశాయి.

చిన్నాకు తన తప్పు బాగా తెలిసి వచ్చింది. తన వస్తువులన్నీ తనను వదలి వెళ్ళి పోతున్నందుకు బాధ వేసింది. ఏడుస్తూ ఇంట్లోకి వెళ్లిపోయాడు. అక్కడ తన కుందేలు బొమ్మ



కనిపించింది. చిన్నా ఉరుక్కుంటూ దానితో నీవు మాత్రం ఎందుకున్నావ్? నీవు వాళ్లతో పాటే వెళ్ళిపో! అంటూ భోరున ఏడ్చాడు. నేస్తం కుందేలు బొమ్మకు బాధ వేసింది. ''నేనెందుకు వెళతాను? నన్ను నీవు ప్రేమగా చూసుకుంటున్నావు కదా. చిన్నా! ఏడవకు, రా! పోదాం!! వాళ్ళందరినీ క్షమించమని అడిగి పిలుచుకొద్దాం'' అంది. చిన్నా, అందరితో ఇకనుంచి ఉదయాన్నే లేస్తాను. నిదానంగా అన్ని పనులు చక్కగా చేస్తాను. తీసిన వస్తువును తీసిన చోటపెడతాను. క్రమశిక్షణతో ఉంటాను అని క్షమించమని అడిగాడు. అందరూ నవ్వుకుంటూ చేయి చేయి పట్టుకొని ఇంట్లోకి వచ్చారు.

"ఇంకా లేవలేదా?" పైగా నవ్వుతూ నిద్ర నటిస్తున్నావా అన్న అమ్మ మాటలకు ఉలిక్కిపడి లేచాడు చిన్నా. ఇదంతా కల అని తెలుసుకున్నాడు. అప్పటినుండి అన్ని వస్తువులను బుద్ధిగా వాడుకోవడం మొదలుపెట్టాడు.

  

## ఇవి చేద్దాం

  

- **మాట్లాడుకుందాం**

1. నిద్రలేవగానే నీవు ముందుగా ఏం చేస్తావు?
2. నిద్ర లేవగానే ఏ యే వస్తువులు అవసరమవుతాయి?
3. నీవు వాడుకునే వస్తువులను తిరిగి వాటి స్థలాలలో పెడతావా?
4. నీకు కలలు వస్తాయా? ఏదైనా ఒక కలను చెప్పుము.

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. చిన్నా బాత్‌రూమ్ లో ఏమి వెతక సాగాడు?
2. కిటికీలో నుంచి బయటికి చూసిన చిన్నాకు ఏమేమి కనిపించాయి?
3. తన తప్పు తెలుసుకున్న చిన్నా ఏమి చేశాడు?

- **అర్థాలు తెలుసుకుంటా. సొంత వాక్యాలలో ఉపయోగిస్తా.**

ఒబ్బిడిగా = జాగ్రత్తగా ..............................................................

ముస్తాబు = అలంకరణ ..............................................................

చులకన = అవమానం ..............................................................

నేస్తం = మిత్రుడు ..............................................................

## ● ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారు.

1. "నా మూతను తీసి పడేస్తావ్... నేను ఎండిపోతానన్న ఆలోచన నీకు ఉండదు."
2. "నాలో ఇరుక్కున్న వెంట్రుకలను శుభ్రం చేయకుండా వదిలేస్తావు."
3. "తిరగా మరగా విప్పి ఏ కుర్చీ మీదో, నేల మీదో కాళ్లతో విసిరేస్తావు."
4. "నేనెందుకు వెళతాను?నన్ను నీవు ప్రేమగా చూసుకుంటున్నావు కదా."

## ● జతపరుస్తా

| | |
|---|---|
|  | వెంట్రుకలు |
|  | పేస్టు |
|  | పెన్సిల్ |
|  | స్నానము |
|  | మేజోళ్ళు |

## ● వ్యతిరేక పదాలు రాస్తా.

ఉదా: గుమ్మడికాయ పెద్దది. జామకాయ చిన్నది.

1. బల్ల మీద పుస్తకం  బల్ల ............... బంతి

2. గోడ .............. ఎలుక  గోడ వెనుక పిల్లి

3. బావి దగ్గర కుండ  బావికి ............... చెట్టు

- పాఠంలోని పేర్లను వెదికి కింది చిత్రంలో రాస్తా.




- గీతగీసిన పదాలను గమనించండి - చూపిన విధంగా పట్టికలో రాయండి.

1. గడ్డి వాము వానకు తడిసింది.
2. రోడ్డు వేయడానికి కంకరరాళ్ళు కుప్పగా పోశారు.
3. ఇసుక దిబ్బ పై పిల్లలు పిచ్చుకగూళ్ళు కట్టారు.
4. రైతులు ధాన్యాన్ని రాశిగా పోశారు.
5. క్రికెట్ జట్టులో 11 మంది ఆటగాళ్ళు ఉంటారు.

| | సమూహవాచక పదాలు |
|---|---|
| ఉదా: 1. గడ్డి | వాము |
| 2. కంకరరాళ్ళు | |
| 3. | |
| 4. | |
| 5. | |



- **పదంలో దాగి ఉన్న పదాలు తెలుసుకుందాం.**

ఉదా: విజయవాడలో వీధి = వాడ



పకోడిలో ఉన్న ప్రాణి = ..........................



భాగాహారంలో ఉండే నగ = ..............................................



బలపాలులో తాగేవి = ...........................



కాకినాడలోని పక్షి = .....................................................



మేనత్తలో ఉన్న ప్రాణి = ..........................

- **సరియైన**  **విరామ చిహ్నాలను గుర్తించి రాస్తా.**

1. చిన్నా ఏడవకు రా పోదాం
2. ఇంకా లేవలేదా
3. అన్నీ వెళ్ళి పోయాయి
4. నీవు మాత్రం ఎందుకున్నావ్ వెళ్ళిపో

- **చిన్నావల్ల విసిగి పోయిన తన వస్తువులు ఏమన్నాయో 5 లేక 6 వాక్యాల్లో రాస్తా.**

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................



- **పాఠాన్ని నాటకీకరణ చేయండి.**

## ఎలా చేయగలం

- **చర్చిద్దాం**
- ఇంటిలోని వస్తువులను, తరగతి గదిని శుభ్రంగా ఉంచుట.
- మన పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుట.

# విరామ చిహ్నాలు



పిల్లలు !ఎలా ఉన్నారు? మేము గుర్తున్నామా?

మీరు పూర్ణ విరామం. ప్రతి వాక్యం చివర వుంటారు.



మీరు ప్రశ్నార్థకం. ప్రతి ప్రశ్న చివర ఉంటారు.



శభాష్ మమ్మల్ని బాగా గుర్తుపెట్టుకున్నారే.

మరి వీళ్లెవరు?





నా పేరు స్వల్పవిరామం.ఆంగ్లంలో నన్ను 'కామా' అంటారు.

వాక్యంలో కొంత విరామం కావలసిన చోట ఉంటాను.

ఉదా : బూట్లు, మేజోళ్ళు, దువ్వెన, పేస్టు, బ్రష్, దిండు
ఇల్లు విడిచి వెళ్ళి పోతున్నాయి.
ఇలాగే వరుసగా వచ్చేపదాలు జాబితాలో వాటిని వేరుపరచి
చూపటానికి సహాయపడతాను.

ఓ..... అలాగా ....మరి మీరు!





నా పేరు ఆశ్చర్యార్థకం.నేను ఎవరినైనా పిలిచినప్పుడు,
ఆశ్చర్యం, భయం, కోపం, ఆనందం తెలిపేచోట ఉంటాను.

ఉదా : చిన్నా! త్వరగా నిద్రలేవాలి.
అబ్బో! ఎంత పెద్ద లడ్డో.
బాబోయ్! సింహం. ఇలా అన్నమాట
ఈ రోజు కొత్త విషయాలు తెలుసుకున్నాం.



మేమంతా ఒకే జట్టు. మమ్మల్ని ''విరామ చిహ్నాలు'' అంటారు.

# 7 చదువు

తెలుగు పుస్తకం చదివేస్తా
తేనెల భాషను నేర్చేస్తా

గణిత పుస్తకము చూచేస్తా
గబగబ లెక్కలు చేసేస్తా

సాంఘిక శాస్త్రం చదివేస్తా
ప్రపంచ జ్ఞానం ఆర్జిస్తా

సామాన్య శాస్త్రం తెరిచేస్తా
విజ్ఞానంతో వికసిస్తా





ఆంగ్ల, మరాఠీ పుస్తకాలతో
అన్యభాషలు నేర్చేస్తా

అన్ని చదువులు చదివీ చదివి
అంతరిక్షంలో విహరిస్తా.



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. నీవు తెలుగు కథల పుస్తకం చక్కగా చదవగలవా?
2. నీకు గణితం అంటే ఇష్టమేనా ?లెక్కలు బాగా చేస్తావా?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. ప్రపంచ జ్ఞానం ఆర్జించాలంటే ఏ శాస్త్రం చదువుతావు?
2. నీకు ఏ ఏ భాషలు అర్థం అవుతాయి? ఏఏ భాషలలో మాట్లాడగలవు?
3. అన్ని చదువులు చదివీ చదివి ఏం చేస్తావు?

- **అర్థాలు తెలుసుకుంటా. సొంతవాక్యాలలో ఉపయోగిస్తా.**

1. అంతరిక్షం = ఆకాశం ..................................................
2. విహరించుట = సంచరించుట ..................................................
3. ఆర్జిస్తా = సంపాదిస్తా ..................................................

- **ఖాళీలను సరైన పదాలతో పూరిస్తా.**

(జ్ఞానం, చదివేస్తా, లెక్కలు)

తెలుగు పుస్తకం ...................................

గబగబ ................................... చేసేస్తా

సామాన్య శాస్త్రం తెరిచేస్తా ఎంతో ................................... ఆర్జిస్తా.

- **కింది తెలుగు, గణితం, మరాఠీ పుస్తకాలకు చిత్రాలు గీస్తా. పేర్లు రాస్తా. ముఖ చిత్రాలు తయారు చేస్తా.**



- **వచనాలు తెలుసుకుంటూ, వాక్యాలలో ఉపయోగిస్తా.**

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| పుస్తకం | పుస్తకాలు |
| బలపం | బలపాలు |
| కాకి | కాకులు |
| కీటకం | కీటకాలు |

- **"విజయనగరం" పదంలో దాగి ఉన్న కొత్త పదాలు తెలుసుకుంటూ.**

మనుష్యుల పేర్లు = విజయ, జయ; ఆభరణం = నగ

పెద్ద పట్టణం = నగరం; హిందీభాషలో వేడి = గరం

- **గేయాన్ని చదవండి. ప్రాసపదాలు రాయండి.**

......................., ......................., ......................., .......................

- **తెలుగు అంకెలు :**

| ౧ | ౨ | ౩ | ౪ | ౫ |
|---|---|---|---|---|
| ఒకటి | రెండు | మూడు | నాలుగు | ఐదు |
| ౬ | ౭ | ౮ | ౯ | ౧౦ |
| ఆరు | ఏడు | ఎనిమిది | తొమ్మిది | పది |

**విద్యార్థి సూచన :** వివిధ వార్తాపత్రికలలోని ఛాయాచిత్రాల కత్తిరింపులను సేకరించండి. వాటి గురించి తరగతిలో చెప్పండి.

# కథ చదువుతా. పేరు పెడతా

గురవయ్య ఇంటి అరటి చెట్టుకు కాసిన రెండు అరటి **గెల**లు తీసుకున్నాడు. అతని భార్య సావిత్రమ్మ పాలకూర, గోంగూర, మెంతికూర ఆకుకూరలను **కట్ట**లుగా కట్టి బుట్టలో వేసుకుంది. సంతలో అమ్మడానికి బయలుదేరారు. ఈ రోజు పాఠశాలలకు సెలవు కదా! మేము కూడ మీతో వస్తామన్నారు గోపి, గీత. సరేపదండి అన్నాడు గురవయ్య. దారిలో గడ్డి **వాములు** చూశారు. సంతలో గోపి ఒక ద్రాక్ష **గుత్తి** కొన్నాడు. గీత ఒక పుష్ప **గుచ్ఛము** కొన్నది. బెల్లం అమ్మేచోట చీమలు **బారులు**గా పోతున్నాయి. గీత, గోపి వాటిని చూస్తూ వున్నారు. సాయంకాలం ఇంటికి బయలుదేరారు. మేతకు వెళ్ళి తిరిగి వస్తున్న ఆవుల **మంద**ను, మేకల **మంద**ను చూశారు. కొందరు పచ్చగడ్డి **మోపు**లను తలపై మోసుకొస్తున్నారు. గీత, గోపి ఆడుతూ, పాడుతూ అమ్మా, నాన్నతో ఇంటిని చేరుకున్నారు.











ఉ. సూచన : కథలోని సమూహవాచక పదాలను పిల్లలు గమనించేలా చూడండి.

# 8 చీమ చేసిన మేలు

రామాపురంలో రామయ్య, సోమయ్య అనే అన్నదమ్ములు ఉండేవారు. అన్న రామయ్య కష్టజీవి. తమ్ముడైన సోమయ్య సోమరి. రామయ్య కష్టపడి సంపాదిస్తుండే వాడు. సోమయ్య కష్టపడకుండా రామయ్య పై ఆధారపడి బ్రతికేవాడు.



కొంత కాలానికి రామయ్య రోగంతో మంచం పట్టాడు. సోమయ్య ఆకలితో నకనకలాడుతూ ఒక మూలన కూర్చున్నాడు.

అంతలో అనుకోకుండా సోమయ్య కళ్ళు ఒక చీమ మీద పడ్డాయి. చిన్నదైన చీమ దానికన్నా పెద్దదైన గింజని అష్టకష్టాలు పడుతూ మోసుకుంటూ కనిపించింది. చిన్నదైనా చీమ దానికి మించిన పెద్ద పని చేస్తుంది. పెద్దవాడినైనా నేను కనీసం చిన్న పని కూడా చేయకుండా సోమరిగా ఉంటున్నాను. ఇలా సోమరిగా ఉండటం వల్లే కదా. ఈరోజు ఆకలితో బాధపడాల్సి వచ్చింది. కష్టపడి పని చేస్తే ఈ కష్టాలే ఉండవు కదా. ఈరోజే పని వెతుక్కుంటాను. కష్టపడి పని చేస్తాను.

''శ్రమించే ఓ చిన్న చీమా! నువ్వు నాకు కనిపించి పెద్ద మేలే చేశావు. నీకు కృతజ్ఞతలు. నీలాగే నేను శ్రమిస్తాను'' అని చీమకి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకొన్నాడు. రామయ్యకు వైద్యం చేయించడానికి, తన ఆకలి తీర్చుకోవడానికి సోమరితనాన్ని జయించిన సోమయ్య పని వెతుక్కోవడానికి బయటకు వెళ్ళాడు. చిన్నదైన చీమ సోమయ్యకు కళ్ళు తెరిపించింది.



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1. మీ ఇంట్లో ఎవరెవరు పనిచేస్తారు?
2. సోమరి అని ఎవరిని అంటారు?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. రామయ్య ఎలాంటివాడు?
2. పాఠంలో అన్నదమ్ముల పేర్లు రాయండి.
3. చీమ ఏమి చేస్తున్నది?
4. సోమయ్య ఎందుకు మూలన కూర్చున్నాడు?
5. సోమయ్య చీమకు ఎందుకు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాడు?

- **పదాలకు అర్థాలు తెలుసుకుంటా.**

సోమరి = బద్ధకస్తుడు,
అష్టకష్టాలు = అనేక బాధలు,
కృతజ్ఞతలు = ధన్యవాదాలు,
శ్రమించుట = కష్టపడుట

- **చీమ - గొల్లభామ ఏం మాట్లాడుకున్నాయో ఊహించి సంభాషణ రాస్తా.**



గొల్లభామ : ....................................................................

చీమ : ....................................................................

గొల్లభామ : ....................................................................

చీమ : ....................................................................

- వచనాలు జతపరుస్తా.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| చీమ | ఆకులు |
| ఆకు | చీమలు |
| పుస్తకం | పువ్వులు |
| పువ్వు | పుస్తకాలు |

- వ్యతిరేకపదం జతపరచండి.

| | |
|---|---|
| బయట | చిన్న |
| పెద్ద | సుఖం |
| కష్టం | కింద |
| మీద | లోపల |

- పదాల మధ్య అంతరం, విరామ చిహ్నాలతో సహా వాక్యాలను అనులేఖనం చేయండి.

- గౌరి, ముంతాజ్, మేరీ, థామస్‌లు అష్టాచెమ్మా ఆడుతున్నారు.
- వారి కుక్కపిల్ల, పిల్లి ఆటను చూస్తూ కూర్చున్నాయి.
- గౌరీ తల్లి వారికి జామపండ్లు, అరటి పండ్లు ఇవ్వడానికి వచ్చింది.
- ఆమె మేరీ, థామస్‌లను చూచి కొత్త స్నేహితులా! అని అడిగింది.
- అవునమ్మా! మన రామాపురానికి కొత్తగా వచ్చారు. అంది గౌరి
- ఆమె అలాగా! పిల్లలూ మీది ఏ ఊరు? అని అడిగింది.
- మాది రాజమండ్రి పిన్ని గారు అన్నారు పిల్లలు.



.....................................................................................

.....................................................................................

.....................................................................................

.....................................................................................

.....................................................................................

.....................................................................................

.....................................................................................

# 9 మొక్కతో చెలిమి.

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.



చిన్ని బాలలు వచ్చారు
చిట్టి మొక్కలు తెచ్చారు
మొక్కలు చక్కగ నాటారు
చుట్టూ పాదులు చేసారు



రోజూ నీరు పోశారు
చక్కని ఎరువు వేశారు
మొలకలు ఎదుగుట చూసి వారు
మొక్కతో చెలిమి చేశారు



చెట్లుగ ఎదుగుట చూశారు
సంతోషం వెలిబుచ్చారు
పువ్వులు పూయుట చూసి వారు
నవ్వులు రువ్వుతూ గెంతారు



పిందెలు వేయుట చూశారు
దరహాసంతో మురిశారు
పళ్ళు కాయలు తెంపి వారు
ఆనందంగా తిన్నారు



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. నీవు ఎప్పుడైనా మొక్కను నాటావా? నాటిన తర్వాత ఏం చేయాలి?
2. ఈ గేయంలో పిల్లలు మొక్కలు ఎదగటానికి ఏమి చేశారు?
3. చిన్ని బాలలు పువ్వులు పూయుట చూసి ఏమి చేశారు?
4. దరహాసంతో చిన్ని బాలలు ఎందుకు మురిశారు?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. గేయంలోని అంశాలకు చిత్రాలకు గల సంబంధం గురించి సొంతమాటల్లో చెప్పండి.
2. మొక్కలతో మీరు చెలిమి ఎలా చేస్తారో చెప్పండి.
3. రకరకాల కాయలు, పండ్లతో ఏ ఏ తినుబండారాలు చేసుకోవచ్చు ?

- **అర్థాలు తెలుసుకుంటా. సొంత వాక్యాలలో ఉపయోగిస్తా.**

మొలకలు = లేతమొక్కలు; చెలిమి = స్నేహం, పిందెలు = లేతకాయలు; దరహాసం = చిరునవ్వు

- **గేయ చరణాలను పూరిస్తా.**

| | |
|---|---|
| చిన్ని ....................... వచ్చారు. | చిట్టి ....................... తెచ్చారు. |
| మొక్కలు ....................... నాటారు | చుట్టూ ....................... చేశారు. |
| చెట్టుగ ....................... చూశారు. | ....................... వెలిబుచ్చారు. |
| పువ్వులు ....................... చూసివారు. | నవ్వులు రువ్వుతూ ....................... |



**చర్చావేదిక :** అంశాలు : ● మొక్కలను ఎలా పెంచాలి? ● మొక్కల వలన లాభాలు ఏమిటి?
● మొక్కలు పెంచడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఖాళీలలో సరైన వచనాలు రాస్తా.

| పండు | పళ్ళు |
|---|---|
| రోలు | |
| తేలు | |
| పచ్చడి | |
| రాయి | |

- స్నేహితులదినోత్సవ సందర్భంగా పిల్లలు బడి తోటలోకి వెళ్ళారు. చెట్లతో చెలిమి చేస్తారు, కాబట్టి చెట్లకు స్నేహపు పట్టీ (ఫ్రెండ్‌షిప్ బ్యాండ్) కడుతున్నారు.
మీరూ చేస్తారు కదూ చెట్లతో చెలిమి ఎలా చేస్తారో చెప్పండి.




- ప్రాసపదాలు రాస్తా.

వచ్చారు = ................., ............... పోశారు = ................., ...............

చేశారు = ................., ...............

- కింది వాక్యాలలోని పేర్లు-పేర్లకు బదులుగా వాడిన పదాలను గమనించండి-రాయండి.

1. పువ్వులు బాగా విర బూశాయి.
   అవి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2. ఏనుగు చాలా బలమైనది.
   అది అడవిలో బలమైన జంతువు.

3. జాలర్లు వలతో చేపలు పడతారు.
   వారు చాలా నేర్పరులు.

4. గలీవర్ సముద్రయానం చేశాడు.
   అతడు సాహసవీరుడు.



| పేర్లు | పేర్లకు బదులుగా పదాలు |
|---|---|
| పువ్వులు | అవి |
| | |
| | |
| | |

- ఎవరెవరు ఏమన్నారు? ఊహించి రాయండి.

చిత్రంలో ఒకరితో ఒకరు ఏమి మాట్లాడుతున్నారో ఊహించి రాయండి.



......................................

......................................

......................................

......................................

......................................



చదువుదాం-తెలుసుకుందాం.

# చిట్టిపాప - చిన్ని మొలక



మా పాప మామిడి
పండు తిన్నాది
మట్టిలో టెంకను
పారవేసింది.



ఒకరోజు పచ్చని
మొలక పిలిచింది
'ఎవరు నువ్వ' ని పాప
మొలకని అడిగింది.



నువ్వు పారేసిన
టెంకలో పుట్టాను
చెట్టుగా పెరిగి నే
పళ్ళు ఇస్తాను.

ఆవుకి మేకకి
అందకుండా 'నన్ను
పెంచుకో' అని చెప్పి
మొలక నవ్వింది.



**చెట్టును మనం రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది.**

# 10. పాఠశాల గ్రంథాలయ సందర్శనం

మూడవ తరగతి పిల్లలందరూ మొట్టమొదటిసారిగా పాఠశాల గ్రంథాలయానికి వెళ్లారు. అచట ఉన్న అనేక పుస్తకాలను, నిశ్శబ్ద వాతావరణాన్ని చూసి ఆశ్చర్యపోయారు. గ్రంథపాలకులు శ్రీమతి సుశీలగారు అందరినీ సంతోషంగా ఆహ్వానించారు.





మేడంగారు! ఇక్కడే కూర్చుని చదువుకోవచ్చా?
ఓ! చదువుకోవచ్చు.
నిశ్శబ్దంగా చదువుకోవాలి.
పుస్తకాలను నలపటం, మడవటం, చింపటం చేయకూడదు.
పుస్తకాలలో రాయకూడదు.
మేడంగారు! ఒక ప్రశ్న అడగొచ్చా?
తప్పకుండా. అడుగమ్మా
ఇంటికి తీసుకువెళ్లి, చదువుకుని తిరిగి ఇవ్వచ్చా?
తీసుకెళ్లవచ్చు. గ్రంథాలయ రిజిస్టర్‌లో పుస్తకం తీసుకున్నప్పుడు, 15 రోజుల్లో తిరిగి ఇచ్చునప్పుడు నమోదు చేసుకోవాలి.



# ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. పాఠంలో విద్యార్థులను ఎవరు ఆహ్వానించారు?
2. నీవు ఎప్పుడైనా గ్రంథాలయం చూశావా?
3. నీకు ఏ పుస్తకాలు చదవడం ఇష్టం?
4. నువ్వు చదివిన చిత్రకథల పుస్తకాల పేర్లు చెప్పు.

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. మూడవ తరగతి విద్యార్థులందరూ మొదటిసారిగా ఎక్కడికి వెళ్లారు?
2. గ్రంథాలయంలోనికి వెళ్లిన విద్యార్థులు ఎందుకు ఆశ్చర్యపోయారు?
3. గ్రంథాలయంలో పుస్తకాలను ఏ విధంగా అమరుస్తారు?
4. గ్రంథాలయ నియమాలు ఏమిటి?
5. గ్రంథాలయ సందర్శనం వలన ప్రయోజనం ఏమిటి?

- **క్రింది పట్టికలోని పదాలకు వచనాలు రాయండి.**

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| ఉదా: తాళం | తాళాలు |
| పుస్తకం | |
| వారం | |
| గ్రంథాలయం | |
| ధన్యవాదం | |

**విద్యార్థి సూచన :**

- గ్రంథాలయం నుండి తెచ్చుకున్న పుస్తకాలలో నీవు చదివిన కథలు /గేయాల గురించి సహ విద్యార్థులతో చర్చించండి.
- గ్రంథాలయంలోని పుస్తకాల శీర్షికలు, ముఖచిత్రం, వెనుక అట్ట అందులోని అంశాలను గమనించండి. చర్చలో పాల్గొనండి. తరువాత పుస్తకాన్ని ఎంపిక చేసికొని నియమిత కాలంలో చదవండి.

# 11 యుక్తి

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.



మబ్బులు దుబ్బులు తాకంగా
కాకమ్మొక్కటి ఎగిరింది
దప్పిక వేసీ గిరగిర తిరిగీ
నీటి కోసమై వెతికింది.



తిరిగీ తిరిగీ చిన్న మూతి
కూజా ఒక్కటి చూచింది
అందనినీటిని అడుగున చూచి
పొందుట ఎట్లని తలచింది.



చిన్ని చిన్ని రాళ్ళను ఏరి
కూజాలో పడవేసింది
రాయీ రాయికి నీరు పొంగి
అంచుల దాకా వచ్చింది.

యుక్తికి మించినదేదీ లేదని
దాహం తీర్చుక ఎగిరింది
యుక్తితో బాల బాలికలారా
బతుకుట మీరు నేర్వండి.







## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. నీకు దాహం అయితే ఏమి చేస్తావు?
2. మీ ఇంటిలో నీరు వేటిలో నింపుకుంటారు?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. కాకమ్మ ఎలా, దేని కోసం వెతికింది?
2. కాకమ్మ తిరిగి తిరిగి ఏమి చూసింది? అందులో నీళ్లు ఎక్కడి వరకు ఉన్నాయి?
3. కూజాలోని నీరు పైకి రావడానికి కాకమ్మ ఏమి చేసింది?
4. కవి బాలబాలికలకు ఏమి సలహా ఇచ్చారు?

గేయాన్ని సొంతమాటలలో కథలాగా ఐదారు వాక్యాలలో రాయండి.

- **గేయ పంక్తులను పూరించండి.**

1. చిన్ని .......... .......... ను ఏరి
   ....................లో పడవేసింది.
   రాయి రాయి కి ...........పొంగి
   ........................దాకా వచ్చింది.

2. ............. కి మించిన దేదీలేదు
   దాహం................. ఎగిరింది.
   యుక్తితో.................. బాలికలారా
   బతుకుట మీరు...................

- **నక్కయుక్తితో ద్రాక్షపండ్లను ఎలా పొందింది. 5 లేక 6 వాక్యాల్లో రాయండి.**







# 12. సముద్ర నేస్తాలు

(నాటిక )



**జట్టు నాయకుడు :** సభకు నమస్కారం. ఇప్పుడు మూడవ తరగతి విద్యార్థులు సముద్ర జంతుజాలం అనే చిరునాటికను ప్రదర్శిస్తారు.

**చేపలు :** (నాట్యం చేస్తూ) మేమంతా రంగురంగుల చేపలం. పెద్ద, చిన్న తేడా లేకుండా కలిసికట్టుగా సముద్ర జలాలలో ఈదుతాం.

**రొయ్యలు :** (కులుకుతూ)మేమంతా నలుపు, తెలుపు, ఎరుపు రంగులలో వుంటాము. మాకు చాలా జతల కాళ్ళు, గట్టి సూది లాంటి ముక్కు ఉంటుంది. చాలా చాలా బాగా ఈదుతాం.

**తాబేళ్ళు :** (నిదానంగా ఈదుతూ) మేమంతా తాబేళ్ళం. మాపై బరువైన కవచం ఉంటుంది. అదే మాకు రక్షణ. సముద్రంలోని పాచిని, సముద్ర గడ్డిని తింటాం. నిదానంగా అయినా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుతాం. నత్తలు, పీతలాగ నీటిలోను, నేల పైనా వుంటాం. అందుకే మమ్మల్ని ఉభయచరాలు అంటారు.

**నత్తలు :** ఎక్కడికైనా వెళ్లగలం. ఎంత ఎత్తైన చెట్టునైనా ఎక్కగలం. మెల్లగా నడుస్తాం. తాకితేచాలు శంఖం లాంటి గుల్లలోకి దూరుతాం. సముద్రాన్ని స్వచ్ఛ పరుస్తాం. 'నత్త నడక' సామెత మాదే.

పీతలు : పీతలమండీ పీతలం ..... మమ్మల్ని ఎండ్రకాయలు అని కూడా అంటారు. మాకు హాని కలిగిస్తే గిట్టలతో కత్తిరిస్తాం.

సముద్ర గుర్రాలం : గుర్రాల్లా ఉన్నాం ఏంటి అని అనుకుంటున్నారా! అవును మేము గుర్రం ఆకారంలోని సముద్ర గుర్రాలం.

ఆక్టోపస్: ఎనిమిది చేతులు మాకు. మా ఆహారాన్నిపట్టుకు తింటానికి, చక చక ఈదుతూ వెళ్ళటానికి.

నక్షత్ర చేపలు : ఆకర్షణీయమైన సముద్ర జీవులం.

జెల్లీ చేపలు : మేము జెల్లీలం. పారదర్శకంగా, గొడుగుల్లా, గిన్నెల్లా అందంగా ఉంటాము. చీకట్లో మెరుస్తూ ఉంటాము.

తిమింగలాలు : తిమింగలాలమండీ తిమింగలాలం. మా ఆకారం చూశారుగా ఎంత విశాలమైనదో. సముద్ర జలాలలో మేమే అతిపెద్ద జంతువులం. మా అరుపు సుదూరాలకు వినిపిస్తుంది. మా తోకతో కొడితే ఓడలు కూడా కదులుతాయి. పెద్ద చేపలు, చిన్న చేపలు, సముద్ర మొక్కలు, పాచి మా ఆహారం.

(అన్ని సముద్ర జంతునేస్తాలు కలసి నిలబడతాయి.)

మేమంతా నేస్తాలం. ఈ అద్భుతమైన కడలిలో ఆనందంగా జీవిస్తున్నాం. కానీ మీరంతా ప్లాస్టిక్ సంచులు, సీసాలు, అనేక రకాల చెత్తని వేసి సముద్రనీటిని కలుషితం చేస్తున్నారు. మీరు ఎన్నో విధాలుగా ఉపయోగపడే సముద్రాన్ని రక్షించండి.







## ఇవి చేద్దాం





- **మాట్లాడుకుందాం.**

1. మీరు ఎప్పుడైనా సముద్ర తీరానికి వెళ్లారా?
2. సముద్ర తీరంలో ఏమేమి చూశారు?
3. సముద్రపు నీటి రుచిని చూశారా ?ఎలా ఉంటుంది?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. మూడవ తరగతి విద్యార్థులు ఏమి ప్రదర్శించారు?
2. పీతలను ఏమని అంటారు?
3. ఉభయచరాలు అని వేటిని అంటారు? మూడింటి పేర్లు రాయండి.
4. మనం సముద్రపు నీటిని ఎలా కలుషితం చేస్తున్నాము?
5. సముద్ర జలాల్లో అతిపెద్ద జంతువు ఏది?
6. సముద్రం అందులోని జంతుజాలం అంతా మనకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?

- **గడినుడిలో వ్యతిరేక పదాలు గుర్తిస్తా - రాస్తా.**

| | | | | |
|---|---|---|---|---|
| పె | క | గ | చ | ప |
| ద్ద | కిం | చీ | జ | ల్ల |
| ట | ద | క | థ | ము |
| డ | మ | టి | నం | వ |
| త | వే | గం | బ | యం |

| | |
|---|---|
| చిన్న | |
| నిదానం | |
| ఎత్తు | |
| పైన | |
| వెలుతురు | |

- **నచ్చిన మూడు సముద్ర జంతువులను చిత్రిస్తా, రంగులు వేసి, పేర్లు రాస్తా.**



- చిత్రాన్ని గమనిస్తా. తల్లిచేప, తండ్రిచేప ఎందుకు దుఃఖంగా ఉన్నాయి? నీటి కాలుష్యం గురించి ఏమి మాట్లాడుకుంటున్నాయి? ఊహించి చెప్తా - రాస్తా.



.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

- కింది గడినుడిలో సముద్ర జంతుజాలాన్ని గుర్తిస్తా.








| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| న | క్ష | త్ర | చే | ప | తా | జె |
| త్త | చే | త్త | ఆ | తి | బే | ల్లీ |
| లు | ప | చే | క్టో | మిం | ళ్ళు | చే |
| న | లు | హ | ప | గ | న | ప |
| క్టో | న | లు | స్ | లం | ర్ర | రొ |
| పీ | త | లు | ఆ | లు | లు | య్యి |
| స | ము | ద్ర | గు | ర్రా | లు | లు |






- కింది వాక్యాలలో నామవాచకాలను గుర్తిస్తా.

1. మేమంతా రంగురంగుల చేపలం.
2. రొయ్యలు నలుపు, ఎరుపు, తెలుపు రంగులలో వుంటాయి.
3. నత్తలు మెల్లగా నడుస్తాయి.




ఉపాధ్యాయుడు : విద్యా! నల్లబల్ల మీద కనిపించే మొదటి రెండు వాక్యాలను చదువు.

విద్యా : శ్వేతకు బహుమతి లభించింది. శ్వేత పుస్తకం తండ్రికి చూపింది.

ఉపాధ్యాయుడు : కృష్ణా నువ్వు రెండవ వాక్యములో వచ్చిన 'శ్వేత' అనే పదానికి బదులుగా మరొక పదాన్ని వాడుతూ వాక్యం చెప్పు.

- శ్వేతకు బహుమతి లభించింది.
- శ్వేత పుస్తకం తండ్రికి చూపింది.
- పుస్తకం బహుమతిగా లభించింది.
- పుస్తకం అందమైనది.

కృష్ణ : ఆమె పుస్తకం తండ్రికి చూపింది.

ఉపాధ్యాయుడు : లీలా!నువ్వు ఇప్పుడు తరువాతి రెండు వాక్యాలు చదువు.

లీల : పుస్తకం బహుమతిగా లభించింది. పుస్తకం అందమైనది.

ఉపాధ్యాయుడు : జాన్! ఇప్పుడు నువ్వు రెండవసారి వచ్చిన 'పుస్తకం' బదులుగా వేరొక పదం వాడుతూ వాక్యం చెప్పు.

జాన్ : అది అందమైనది.

ఉపాధ్యాయుడు : శభాష్! ఆమె, అది, అతడు అను వాటిని ''సర్వనామాలు'' అంటారు. శాలీ! ఇప్పుడు నువ్వు చెప్పమ్మా 'సర్వనామం' అంటే ఏమిటి?

శాలి : నామవాచకానికి బదులుగా వచ్చే పదాన్ని 'సర్వనాంమం' అంటారు.

ఉపాధ్యాయుడు : అవును. ఇలాగే

నేను, మేము, మనము,
నీవు, వీడు, మీరు, ఇది, ఇవి,
వాడు, అది, అవి కూడా సర్వనామములే.

# 13 ముందు చూపు

మిల్టన్‌కు పాఠ్యపుస్తకాలే కాక రకరకాల కథల పుస్తకాలు చదవడం చాలా ఇష్టం. పాఠశాల గ్రంథాలయంలోని చిత్ర విచిత్రమైన కథల పుస్తకాలు తెచ్చుకొని చదువుతుంటాడు. ఒకసారితాను చదివిన 'గమ్మత్తు కథల' పుస్తకములోని క్రింది కథను తన స్నేహితులకు చూపాడు. తారుమారైన పదాలను సరిచేసుకుంటూ చదవాల్సిన గమ్మత్తు కథ అది. స్నేహితులందరూ ఎంతో ఉత్సాహంగా చదివారు. ఇప్పుడు మీరు మీ స్నేహితులతో కలిసి చదివి ఆనందించండి.



ఒకసారి రెండు కప్పలకు విపరీతమైన దాహం వేసింది. మండే ఎండల పుణ్యమా అని అవి నివసించే ఊళ్లో చెరువలన్నీ ఎండిపోయాయి. గత్యంతరం లేక అవి ఆ **రుఊ** వదిలి నీటికోసం వెతుక్కుంటూ ఎక్కడికో వెళ్ళసాగాయి.



'వెతకబోయిన తీగె కాలికి తగిలినట్లు' దారిలో వాటికి ఒక **విబా** దర్శనమిచ్చింది. అవి గెంతుకుంటూ ఆ బావి మీదకు ఎక్కాయి. అప్పుడు ఆవేశపరురాలైన **న్నచి ప్పక** ''ఈ బావిలోని నీటిని చూస్తుంటే కొబ్బరి నీరు దీని ముందు సాటిరాదనిపిస్తుంది. మనం ఇందులోకి దూకితే 'తంతే బూరెల బుట్టలో పడ్డట్టే!' మరో లాభం ఏమిటంటే ఇందులో గనుక ఉంటే ఈ భూప్రపంచంలోని ఏ జీవి వచ్చి మనకు **నిహా** చేయలేదు! అంది. అయితే అపార అనుభవం





గడించిన ద్దపె ప్పక, ''చూడు చిన్నా! ధైఏనా చేయబోయే ముందు పది కోణాల్లో ఆలోచించాలి. నీవు చెప్పినట్టే ఈ బావిలోకి దూకామనుకో కొంతకాలం జీవితం సాఫీగా గడిచిపోతుంది. అయితే ఆ రుతవాత ఈ బావి ఎండిపోయిందనుకో మనము బయటికి రాలేము. ఈ బావిలోనే నరకయాతన అనుభవిస్తూ చావాల్సి వస్తుంది!'' అంది.



అప్పుడు చిన్నకప్ప, నేను ''ఇంత దూరదృష్టితో ఆలోచించలేదు. ఆలోచనరహితంగా ఈ బావిలో దూకితే కోరి ప్రమాదం తెచ్చుకున్నట్లే. నీ దయవల్ల నాకు ఆవేశం తగ్గి నచలోఆ పెరిగింది. నీకు నా ధన్యవాదాలు!'' అని చెప్పింది.





## ఇవి చేద్దాం





- **మాట్లాడుకుందాం.**

1. మనకు దాహం వేస్తే ఏం చేస్తాము?
2. మీరు నీటిని ఎక్కడెక్కడ చూశారు?
3. నీకు ఎవరైనా సలహాలు ఇస్తే ఏం చెప్తావు?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. రెండు కప్పలు ఊరు వదిలి ఎందుకు వెళ్తున్నాయి?
2. రెండు కప్పలకు దారిలో ఏం కనిపించింది?
3. చిన్న కప్ప బావిలోని నీటిని దేనితో పోల్చింది?
4. రెండు కప్పలలో ఆవేశపరురాలు ఎవరు?
5. పెద్ద కప్ప ఎటువంటిది?
6. చిన్న కప్ప, పెద్ద కప్పకు ఎందుకు ధన్యవాదాలు చెప్పింది?

- **అర్థాలు తెలుసుకుంటా, రాస్తా.**

విపరీతంగా = ఎక్కువగా, అధికంగా; దాహం = దప్పిక; గత్యంతరము = వేరే దారి; ఆవేశం = తీవ్రకోపం; హాని = కీడు; గడించు = సంపాదించు; దూరదృష్టి = దూరపుఆలోచన, దూరం చూపు.

- **ఎవరు ఎవరితో అన్నారు.**

1. తంతే బూరెల బుట్టలో పడ్డట్లే.
2. నేను ఇంత దూరదృష్టితో ఆలోచించలేదు.
3. ఏదైనా చేయబోయే ముందు పది కోణాల్లో ఆలోచించాలి.

- **పరిచ్ఛేదములోని పదాలను సరిచేస్తూ కథను చదవండి.**

రెండు ల్లుపిలకు ఒక ట్టెరొ దొరికింది. అవి ఒక ట్టుచె కిందికి చేరాయి. రెండూ రొట్టెను రిచివి పంచుకోవడంలో డగొవ పడుతున్నాయి. ఆ చెట్టుపైన ఉన్న తికో దీనిని గమనించింది. క్రిందికి దిగి నేను రిసగా పంచుతానన్నది. రొట్టెను రెండు ముఉక్కగా విరిచింది. ఈ ముక్క కాస్త ద్దపెదిగా ఉన్నది అంటూ కొంచెము కొరికింది. అరే మరీ న్నచిగా అయ్యిందే. సరే రెండోదానిని రుకుకొతా సమానమౌతాయి క్కములు అని రెండో దానిని రికిందికొ. ఇలా పెద్దది, న్నదిచి అని అంటూ రొట్టెను నేతిసి చెట్టెక్కింది. పిల్లులు రెండు రానిశగా వెనుతిరిగాయి.

నీతి : ఇద్దరు గొడవ పడితే మూడవ వానికి లాభము.

- **చిన్న కప్ప, పెద్ద కప్ప పాత్రలు ఏమి మాట్లాడుకున్నాయో పాఠాన్ని సంభాషణ రూపంలో తరగతి గదిలో ప్రదర్శించండి.**

- **ప్రస్తుత పాఠ్యభాగాన్ని సొంతభాషలో చెప్తా.**

- **పాఠ్య భాగం కథలో కొన్ని పదాలు తిరగేసి వ్రాయబడ్డాయి కదా అవి సరిచేసి చదువుతుంటే ఎలా ఉంది. మీ అనుభవం తరగతిలో మీ ఇంటి వారితో పంచుకోండి. మీరు కూడా ఇలాంటి కథను రాసి తరగతిలో పంచుకోగలరు.**

- **ఖాళీలను సరైన కింది ధ్వన్యనుకరణ పదాలతో పూరిస్తా.**

**(బెకబెక, గలగల, మ్యావ్ మ్యావ్, కొక్కొరోకో)**

1. పిల్లి ........................ అంటూ అరుచును.
2. సెలయేరు ...................... పారును.
3. కోడి ........................ అరచును.
4. కప్ప ........................ లాడును.

# 14 ఆటలంటే మాకిష్టం

● అభినయంతో పాడుదాం. ఆటలన్నీ ఆడుదాం.



ఇష్టం... ఇష్టం... మాకిష్టం!
వామనగుంటలు మాకిష్టం
వాన పడవాట మాకిష్టం
బొంగరాలాట మాకిష్టం
కోతికొమ్మచ్చి మాకిష్టం ॥ ఇష్టం... ॥



తొక్కుడు బిళ్ళ మాకిష్టం
అష్టాచెమ్మా మాకిష్టం
కుంటుడు ఆట మాకిష్టం
కళ్ళకి గంతాట మాకిష్టం ॥ ఇష్టం... ॥



దాగుడుమూతలు మాకిష్టం
పరుగు పందెం మాకిష్టం
చదరంగం అంటే మాకిష్టం
ఖో ఖో అంటే మాకిష్టం ॥ ఇష్టం... ॥









## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. మీ స్నేహితులతో కలిసి ఏయే ఆటలు ఆడుకుంటారు?
2. మీ పాఠశాలలో ఏయే ఆటలు నేర్పించారు?
3. మీరు ఆటలు ఎక్కడెక్కడ ఆడుకుంటారు?
4. టీవీలో నీవు చూసే ఆటలలో నీకు ఇష్టమైన ఆటలు ఏవి?
5. క్రికెట్‌లో నీకు ఇష్టమైన ఆటగాడు ఎవరు?

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**
- క్రికెట్ ఆటలో ఆటగాళ్ళు ఉపయోగించే వస్తువుల పేర్లు రాయండి.
- చదరంగం ఆటను 'మెదడుకు మేత' ఆట అని ఎందుకు అంటారు? ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకోండి.
- గేయాన్ని జాగ్రత్తగా చదువుతా. మా తరగతి జట్టుతో చర్చిస్తా.

**క్రింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి - రాయండి.**

1. మీరు విన్న గేయంలో గదిలో ఏయే ఆటలు ఆడతారో రాయండి.
2. ఏయే ఆటలు పరికరాలు లేకుండా ఆడతారు?
3. విశాలమైన ఆటస్థలంలో ఆడే ఆటలు ఏవి?చెప్పండి. రాయండి.

- **కింది ఆటల పేర్లు పదాలను కలపండి.**





| | |
|---|---|
| వామన | మూతలు |
| తొక్కుడు | గుంటలు |
| అష్టా | బిళ్ళ |
| దాగుడు | చెమ్మ |





- **అవగాహన - అనుభవం.**

క్రింది చిత్రాలను చూసి వాటి పేర్లు, చెప్తా.






- **మీ తల్లిదండ్రులను కింది ఆటలను గురించి అడిగి, తెలుసుకోండి, వాటిని మీ స్నేహితులతో కలిసి ఆడండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కాళ్ల గజ్జె | తొక్కుడు బిళ్ళ | గుడు గుడు గుంజం | అచ్చన గాయలు | చికు చికు పుల్ల |

- **చిత్రాన్ని చూడండి. మాట్లాడండి - రాయండి.**



ప్రథమ చికిత్స పెట్టె అంటే .......

..........................................................................

..........................................................................

..........................................................................

ప్రథమ చికిత్స పెట్టెలోని వస్తువులు



1) ......................................

2) ......................................

3) ......................................

4) ......................................

5) ......................................



ఉ. సూచన : విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక అవసరాలుగల వారికి చిత్రాలు–పేర్లను గురించి తగిన రీతిలో వివరించండి.

# మూడు కాళ్ల పరుగు

"మూడు కాళ్ల పరుగు" ఆటలో ఆటగాళ్లు జంటలుగా విడిపోయి ఒకరి భుజాలపై ఇంకొకరు చేతులు వేసి నిలబడతారు.

ఒక ఆటగాడి కుడి కాలిని ఇంకొక ఆటగాడి ఎడమ కాలిని కలిపి కర్చీఫ్‌తో కట్టాలి. ఇలా నాలుగు జంటలు కట్టుకొని నిలబడ్డాక కొంత దూరంలో ఒక ముగింపును/ గెలుపుగీతను నిర్ణయించాలి. నాయకుడు ఈల వేసిన తర్వాత జంట ఆటగాళ్లు నడవ సాగాలి. అంటే ఇప్పుడు మూడు కాళ్లతో నడుస్తారన్నమాట.

ఏ జంట కూడా నేల మీద పడిపోకూడదు. పడిపోతే వారు ఓడిపోయినట్టే. ఏ జంట ముందుగా ముగింపును చేరితే ఆ జంట గెలిచినట్టు.

ప్రయోజనం: ఈ ఆట ఆడటం ద్వారా పిల్లల్లో సమన్వయం అలవడుతుంది.

హెచ్చరిక : ఈ ఆటను ఇసుక/మట్టి నేల మీదనే ఆడాలి.



విద్యార్థులకు విద్య, వినయం, వివేకంతో పాటు ఆట పాటలు, శారీరిక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కూడా అందించినపుడే సంపూర్ణ మూర్తివంతులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారవుతారు.

# 15 బహుమతి

నా పేరు శ్వేత. నేను మూడో తరగతి చదువుతున్నాను. నాకు పాఠ్యపుస్తకాలే కాక మిగతా పుస్తకాలు కూడా చదవడం అంటే ఇష్టం. అందువలన అందరూ నాకు పుస్తకాలే బహుమతిగా ఇస్తుంటారు. ఒకసారి పాఠశాలలో నేను చిత్రలేఖన పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నాను. బహుమతిగా ఏమి లభించిందో తెలుసా? ఒక అందమైన దీర్ఘ చతురస్రాకార పుస్తకం బహుమతిగా లభించింది. "వార్లీ చిత్రాలు" అనేది శీర్షిక. ఎర్రమట్టి రంగు అట్టమీద బంగారు రంగు అక్షరాలతో శీర్షిక ఉన్న పుస్తకమది. చూచుటకు మిక్కిలి ఆకర్షణీయంగా ఉన్నది దాని అట్ట. శీర్షిక చుట్టూ వార్లీ చిత్రాలు గీయబడి ఉన్నాయి. పుస్తకం వెనుక వైపు/వెనుక అట్టపై రచయిత పేరు, ఫోటో ఉన్నాయి. రచయిత వివరాలు ఉన్నాయి.




వార్లీ చిత్రకళ మహారాష్ట్ర ఆదిమవాసుల పారంపరిక చిత్రకళ. తర్వాత పుస్తకాన్ని తెరచి చూశాను. ఒక్కొక్కపుటలో అచ్చెరువు గొలిపే చక్కని చిత్రాలు ఉన్నాయి. చిత్రాలు గ్రామీణ ప్రజల జీవన విధానాన్ని తెలిపే విధంగా ఉన్నాయి. అవి వృత్తాలు, చదరాలు, ముక్కోణాలు, గీతలవంటిసునాయాసమైనఆకారాలతో వివరణాత్మకంగా గీయబడ్డాయి. జంతువుల బొమ్మలు గీసిన విధానం చాలా సులభంగా ఉంది. నాలాంటి చిన్నపిల్లలు కూడా గీయగలిగేలాగా ఉంది. ఈ పుస్తకాన్ని అమ్మనాన్నలకు చూపి చాలా సంతోషపడ్డాను. డ్రాయింగ్ పుస్తకములో కూడా ఈ చిత్రాలను చిత్రించాలని అనుకుంటున్నాను. ఇంత చక్కని పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులకు కూడా "ధన్యవాదాలు" కార్డును తయారు చేస్తున్నాను.





## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం.**

1. మీకు ఏయే పుస్తకాలు ఇష్టం?
2. మీరు చదవటానికి పుస్తకాలను ఎలా ఎంపిక చేసుకొంటారు?
3. నగరంలోని ప్రహరీ గోడలపైగల వార్లీ చిత్రాల గురించి చర్చించండి.

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1. శ్వేత తనకు బహుమతిగా లభించిన పుస్తకం అట్టను ఏమని వర్ణించింది?
2. వార్లీ చిత్రకళ గురించి రాయండి.
3. ''వార్లీ చిత్రాలను ఎలా గీయటం?'' పుస్తకము లోపలి అంశాలను తెలపండి.

- **అర్థాలు తెలుసుకుంటా.**

బహుమతి = బహుమానం; ఆకర్షణీయం = చూడముచ్చట; అచ్చెరువు = ఆశ్చర్యం

- **క్రింది పుస్తకం ముఖచిత్రం-వెనుక అట్టలను గురించి-అంశాల ఆధారంగా చర్చిస్తాము.**

• ముఖ చిత్రం • వెనుక అట్ట వర్ణన • రచయిత వివరాలు • పుస్తకంలోని విషయం






- అవగాహన అనుభవం

మీ డిజిటల్ తరగతిలో వార్లీ చిత్రాల గురించి వివరంగా తెలుసుకోండి.

అందమైన వార్లీ చిత్రాలను గీయండి.

- కింది చిత్రాలను వాటి కింది పదములను పరిశీలించండి.
ఆ పదాలలో
స్త్రీలను (ఆడవారిని) తెలుపు పదాలు ఏవి?
పురుషులను (మగవారిని) తెలుపు పదాలు ఏవి?
ఇతర పదాలు ఏవి? వేరుపరచి పట్టికలో రాయండి.














| స్త్రీలు | పురుషులు | ఇతర పదాలు |
|---|---|---|
| అత్త | మామ | పుస్తకం |

# రోడ్డు నియమాలు పాటిస్తాం.

- ఫుట్‌పాత్ పైననే నడుస్తాము.
- జీబ్రాక్రాసింగ్ వద్దనే రోడ్డు దాటుదాము.
- రోడ్డు దాటే ముందు - కుడిప్రక్క, ఎడమప్రక్క మరలా కుడిప్రక్క గమనించి రోడ్డు దాటుదాము.
- సిగ్నల్స్‌ను గమనిస్తాము, పాటిస్తాము.
- రోడ్డు మీద పరుగెత్తము.
- పెద్దల చేయి పట్టుకొని రోడ్డు దాటుతాము.
- ఎల్లప్పుడు రోడ్డు నియమాలను పాటిస్తాము.



- ఈ నియమాలు మన రక్షణ కోసమే కాక ఇతరుల రక్షణకోసం కూడా. అందుకే తప్పక పాటించాలి.




# నా మొదటి జాబు



ప్రియమైన తాతయ్య, నానమ్మలకు నమస్కారములు.

మీ ఉత్తరం అందింది. అందరం సంతోషించాం.

నేను ఇప్పుడు మూడవ తరగతి చదువుతున్నాను. సొంతంగా చిన్నచిన్న గేయాలు రాయగలుగుతున్నాను. తమ్ముడు కియాన్ బాలవాటికలో ఏవేవో పాటలు నేర్చుకున్నాడు. తన చిన్ని చిన్ని చేతులతో అభినయం చేస్తూ పాడుతుంటాడు. నాన్న వాటిని వీడియో తీశారు. మీకు పంపుతారు. అమ్మ, నాన్న మీకు నమస్కారములు చెప్పమన్నారు. ఇది నా మొదటి జాబు. ఎలా రాశానో చెప్పండి.

ఇట్లు,
మీ మనమరాలు,
అక్షత.





# 16 ఋతువులు

చైత్ర వైశాఖ మాసములు

**వసంత ఋతువు**

చెట్లన్ని చిగురించే కాలం

కోయిల కూయని కూసే కాలం





జ్యేష్ఠ ఆషాఢ మాసములు

**గ్రీష్మ ఋతువు**

మెండుగా ఎండలు మండే కాలం

చెరువులు దొరువులు ఎండే కాలం

శ్రావణ భాద్రపదమాసములు

**వర్ష ఋతువు**

జోరున వానలు కురిసే కాలం

వానలు వరదలు వచ్చే కాలం





ఆశ్వయుజ కార్తీక మాసములు

**శరదృతువు**

తెల్లని మబ్బులు తిరిగే కాలం

చల్లని వెన్నెల కాసే కాలం

మార్గశిర పుష్య మాసములు
హేమంత ఋతువు
మంచు దట్టంగా పట్టే కాలము
పొన్నలు మల్లెలు పూచే కాలం





మాఘ పాల్గుణ మాసములు
శిశిర ఋతువు
గజగజ చలి వణికించే కాలం
గలగల ఆకులు రాలే కాలం



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1. నీకు తెలిసిన కొన్ని పక్షుల కూతలు వినిపించు.
2. మామిడి పండ్లు ఏ కాలంలో దొరుకుతాయి?
3. వానలు కురిస్తే నీకు ఇష్టమా? ఎందుకు?
4. సంవత్సరములో ఎన్ని ఋతువులు ఉంటాయి?

**అర్థాలు తెలుసుకుంటా. సొంతవాక్యాలలో ఉపయోగిస్తా.**

ఉదా: మాసము = నెల

వేసవి సెలవులు మే నెలలో ఉంటాయి.

.......................................................................................................

దట్టము = ఒత్తుగా, గుబురుగా

.......................................................................................................

జోరు = వేగం

.......................................................................................................

- మీ కుటుంబ పెద్దల సహాయంతో తెలుసుకోండి. ఋతువులు-వాటి తెలుగు నెలలు, ఆ నెలలో వచ్చే పండుగలు.




- చిత్రాన్ని చూసి మాట్లాడుకుందాం.



1. పై చిత్రాలు ఏఏ ఋతువులని తెలుపుతున్నాయి?
2. పై రెండు ఋతువుల గురించి చర్చించండి.
3. మీకు ఏ ఋతువు అంటే ఇష్టము? ఎందుకని?

- కింది పట్టికలో మాసముల పేర్లు-ఋతువు పేరు ప్రకృతిలో వచ్చే మార్పులు రాయండి.

| మాసములు | ఋతువు | మార్పులు |
|---|---|---|
| ఉదా: చైత్ర, వైశాఖము మాసములు | వసంత ఋతువు | చెట్లు చిగురిస్తాయి. |
| | గ్రీష్మ ఋతువు | |
| శ్రావణ, భాద్రపద మాసములు | | |
| | | చల్లని వెన్నెల కాస్తుంది. |
| | హేమంత ఋతువు | |
| మాఘ, ఫాల్గుణ మాసములు | | |







- పర్యాయపదాలు.

ఉదా: జాబిలి = చంద్రుడు, చందమామ

భూమి = ఇల, ధరణి, పృథ్వి

భానుడు = సూర్యుడు, రవి, భాస్కరుడు.

- ఖాళీలను సరియైన సమూహవాచక పదంతో పూరిస్తా.

(సమూహం, యూథం, బృందం, గుచ్ఛం)

1. గుత్తిగా కట్టిన పువ్వులను ........................ అంటారు.
2. గాయకుల సమూహాన్ని ...................... అంటారు.
3. ఒక చోట వున్న అనేక చెట్లను .................... అంటారు.
4. ఏనుగుల సమూహాన్ని ..................... అంటారు.

కింది అంశాలను సొంతవాక్యాలలో రాస్తా.:

అంశాలు : • నాకు నచ్చిన ఋతువు • ఆ ఋతువులో ఏమేమి చేస్తాను.

• ఆ ఋతువులో వచ్చే పండుగలు.




- **గీతగీసిన పదాలను గమనిస్తూ పరిచ్ఛేదాన్ని చదవండి.**

సుధాకర్, సరస్వతి అన్నా చెల్లెళ్ళు. వారు తాతయ్య, నానమ్మ, నాన్న, అమ్మ మరియు అదే కాలనీ లోని తమ స్నేహితుడు రియాజ్ వాళ్ళ కుటుంబము, సింగరాయ కొండ నుండి వచ్చిన సుధాకర్ మేనత్త, మేనమామ అంతా కలిసి వనభోజనానికి ఉయ్యూరు వెళ్ళారు. అమ్మ, మేనత్త కలిసి కూరగాయలు తరుగుతున్నారు. నాన్న, రియాజ్ తండ్రి, మేన మామ కలిసి వంటవండుతున్నారు. తాతయ్య, నానమ్మ, పిల్లలు, రియాజ్ కలిసి చెట్లకు ఉయ్యాళ్ళు కట్టేపనిలో ఉన్నారు. అక్కడి దగ్గరలో మొవ్రేడు అనే వాగు పారుతున్నది. చెట్లపై కాకులు, కోయిలలు ఉన్నాయి. కోయిల అరుపు వీనులకు విందుగా వుంది. కొండపై నెమళ్ళు కూడా ఉన్నాయి. సుధాకర్, సరస్వతి, రియాజ్, నెమళ్ళను చూచి ఆశ్చర్యపోయారు. అందరూ సాయంత్రం వరకు ఆటలాడుకొని ఇళ్ళకు వచ్చారు.

పై పరిచ్ఛేదంలో గీత గీసిన పదాలను గమనించారు కదూ! అందులో

1) నాన్న, తాతయ్య, మేనమామ, రియాజ్, సుధాకర్ అనునవి పురుషులను తెలియజేసే పదాలు వానిని ''మహద్వాచకములు'' అంటారు.

2) నానమ్మ, మేనత్త, సరస్వతి, అమ్మ అనునవి స్త్రీలను తెలియజేసే పదాలు, వానిని 'మహతీవాచకములు' అంటారు.

3) మహద్వాచకాలు, మహతీవాచకాలు కాని పదాలు అనగా చెట్లు, కాకులు, నెమళ్ళు, కోయిల, ఉయ్యూరు, తిరుపతి కొండ, మొదలగు వానిని అమహద్వాచకములు అంటారు.

# 17 అందం

● వినండి - అభినయంతో పాడండి.

విరిసిన పువ్వులు
చెట్టుకు అందం
కిలకిల పలుకులు
చిలుకకు అందం



కమ్మని పాటలు
కోకిలకందం
రంగుల నెమలికి
నృత్యం అందం



కొండలు కోనలు
భూమికి అందం
వెన్నెల జాబిలి
మింటికి అందం



దీపపు వెలుగులు
చీకటికందం
వానలు మబ్బులు
చేలకు అందం



చిట్టి పాపలు
ఇంటికి అందం
మంచి మాటలు
మనిషికి అందం



  

## ఇవి చేద్దాం

  

- **మాట్లాడుకుందాం.**

1. చిత్రంలోని రంగు రంగుల పూలను చూస్తే మీకు ఏమి అనిపిస్తుంది?
2. చిత్రంలోని చిలుకలు ఏం మాట్లాడుకుంటున్నాయో ఊహించి చెప్పండి.
3. కమ్మని కోయిల పాటను విన్నావా?
4. నెమలి నృత్యం చేయడం చూశావా?

- **అర్థాలు తెలుసుకుంటా.**

నృత్యం=నాట్యము; మింటికి=ఆకాశానికి; జాబిలి=చంద్రుడు

- **గేయంలోని విశేషాలు జతపరుస్తా.**



నృత్యం అందం



చేలకు అందం



మింటికి అందం



చెట్టుకు అందం

- అందాన్ని ఇచ్చేవి ...........?

భూమికి అందాన్ని ఇచ్చేవి ...............................................................................

చిలుకకు అందాన్ని ఇచ్చేవి ...............................................................................

చీకటికి అందాన్ని ఇచ్చేవి ...............................................................................

మనిషికి అందాన్ని ఇచ్చేవి ...............................................................................




- పదసమూహానికి బదులు ఒక పదం అంటే పదసమూహం లేదా ఒక వాక్యం చెప్పే అర్థాన్ని ఒకే పదంలో చెప్పడం.

ఉదా:

1. భయంలేనివారు = నిర్భయులు
2. దయగలవారు = దయాళురు.

- గేయంలో నాకు నచ్చిన వాటి చిత్రాలను గీస్తా - పేరు రాస్తా.



# శీర్షిక, ఉప శీర్షికలతో రాస్తా.

**స్రవంతి:** రాధా! టీచర్ గారు నచ్చిన విషయం గురించి రాయమన్నారు. రాసిన దానికి శీర్షిక, ఉప శీర్షికలు కూడా పెట్టమన్నారు కదా! నేను నాకు నచ్చిన నెమలి గురించి రాశాను. ఎలా ఉన్నదో చదివి చెప్పు.

**అందాల పక్షి నెమలి**

నీలి, పచ్చ ఈకలు గల పొడవైన తోకతో మిక్కిలి అందంగా ఉండే పక్షి నెమలి. నెమలి తోకలో కన్నుల లాగా మెరిసే ఈకలు ఉంటాయి. వాటినే శ్రీకృష్ణుడు తలపై ధరించేవాడట. పొడవైన తోక మగ నెమలికే ఉంటుంది. మగ నెమలి పురి విప్పి అద్భుతంగా నాట్యం చేస్తుంది. ఆడ నెమలి గుడ్లు పెట్టి పొదుగుతుంది. పిల్లలు చేస్తుంది. నెమలి పిల్లలు మెరుస్తూ ముద్దుగా ఉంటాయి. నెమళ్ళకు వర్షం అంటే ఇష్టం. వర్షాకాలంలో గట్టిగా అరుస్తూ ఆనందిస్తాయి. నెమలి అరుపు కేక లాగా ఉంటుంది. అందుకే దానిని కేకి అని కూడా అంటారు.

**ఆహారం:** నెమలి గింజలు, పండ్లు, పురుగులు, చిన్న చిన్న పాకే జంతువులను తింటుంది.

**నివాసం:** అడవులు, పచ్చిక మైదానాలు, పొలాలు మొదలైన చోట్లలో గుంపులుగా జీవిస్తాయి.

ఎంతో అందమైన పక్షి కాబట్టే నగలు, వస్త్రాలు, చిత్రాలు, చెక్కతో చేసిన వస్తువులపై నెమలి బొమ్మను చిత్రిస్తారు.

ఇంత గొప్ప పక్షి కాబట్టి నెమలిని మన ''జాతీయ పక్షి''గా గుర్తించారు.



**రాధ :** చాలా చక్కగా రాశావు స్రవంతి. ముఖ్యమైన విషయాన్ని శీర్షికగాను, సంబంధించిన విషయాలను ఉపశీర్షికలుగాను పెట్టావు. రాయడానికి ఎంచుకున్న నెమలి బొమ్మల కాగితం అద్భుతంగా ఉన్నది. అభినందనలు.

**స్రవంతి:** ధన్యవాదాలు రాధా.

# 18 తిమ్మప్ప - మామిడి టెంక

తిమ్మాపురంలో తిమ్మప్ప అనే ఓ అమాయకుడు ఉండేవాడు. ఊళ్లో వాళ్లంతా. అతనిని ఆట పట్టిస్తుండేవారు. కానీ అతను ఇవేమీ పట్టించుకోకుండా తన పనేదో తాను చేసుకొనిపోతూ ఉండేవాడు.



ఓ రోజు తిమ్మప్ప తల్లి తిమ్మప్పతో ''నాయనా! పొయ్యిలోకి ఎండు పుల్లలు తెస్తావా'' అని అడిగింది. తిమ్మప్ప ఆమె మాట జవదాటడు. ఎండు పుల్లలు ఏరి తేవడానికి అడవికి వెళ్ళాడు తిమ్మప్ప. అలా అడవిలో నడుస్తుండగా ఓ మామిడి చెట్టు కనిపించింది. ఆ చెట్టు నిండా మామిడిపండ్లు ఉన్నాయి. వాటిని చూడగానే తిమ్మప్పకు నోరూరింది. ఓ పండును తెంపుకొని తింటూ మరలా పుల్లలు ఏరి గంపలో వేసుకోసాగాడు. మామిడిపండు భలే రుచిగా ఉంది. టెంకను కూడా వదలకుండా చీకి రుచిని ఆస్వాదించాడు. మామిడి టెంకను దూరంగా విసిరేసి పుల్లలు ఏరసాగాడు. ఇంతలో.....



కిందపడిన మామిడి టెంక విచిత్రంగా మాట్లాడటం ప్రారంభించింది. "తిమ్మప్పా నా రుచిని ఆస్వాదించి నన్నిలా పడేయటం భావ్యమా! దయచేసి నన్ను బతికించు." అంటూ బ్రతిమలాడింది.

తిమ్మప్ప ఒకసారి బిత్తర పోయాడు. "వామ్మో...! టెంక మాట్లాడుతుందెంటీ? ఇదేం విచిత్రం బాబోయ్! అనుకుంటూ గంపను అక్కడే పడేసి పరుగు అందుకున్నాడు. టెంక తిమ్మప్పను అనుసరించడం మొదలు పెట్టింది. శరీరమంతా చెమటలు పట్టాయి తిమ్మప్పకు. "తిమ్మప్పా... నీకే చెప్పేది నన్ను బతికించమని చెబితే వినిపించుకోకుండా





వెళ్ళిపోతావేం..... నువ్వు ఏదో ఒకటి చేయకపోతే నేను చనిపోతాను" అంటూ అర్థించింది మామిడి టెంక. అయినా పట్టించుకోకుండా ముందుకు వెళ్తున్నాడు తిమ్మప్ప. క్రమంగా బలం తగ్గుతున్న కూడా అది తిమ్మప్ప వదలకుండా వెంటపడుతూనే ఉంది.

తిమ్మప్పకు కోపం వచ్చింది. "ఏయ్ నాకు కోపం తెప్పించకు. నిన్ను ఏం చేస్తానో చూడు!" అని గొయ్యి తవ్వి అందులో టెంకను వేసి మట్టి కప్పాడు. మామిడి టెంక మాటలు ఆగిపోయాయి. హమ్మయ్య టెంక విరగడ అయింది. అనుకొని ఊర్లోకి పరుగులు తీశాడు. అదే రోజు వర్షం కురవడంతో మామిడి టెంకలో మిణుకు మిణుకు మంటున్న ప్రాణం బలపడింది. కొన్ని రోజుల్లోనే నేలను చీల్చుకుని మామిడి మొక్క పైకి వచ్చింది. రెండు, మూడు సంవత్సరాల్లో ఆ చెట్టుకు మామిడికాయలు విరగ కాసాయి.

టెంక భయానికి ఇన్ని రోజులు ఆ దారిలో రాని తిమ్మప్ప కొంతకాలం తరువాత ఒకరోజు నెమ్మదిగా, భయం భయంగా ఆ దారిన నడచుకుంటూ వెళ్ళసాగాడు. తోడుగా తన పెంపుడు కుక్కను కూడా తీసుకవెళ్ళాడు. టెంకను పాతిపెట్టిన స్థలంలో పండ్లతో మామిడి చెట్టు కనిపించింది. దాన్ని ఎగాదిగా చూస్తున్న తిమ్మప్పను ఉద్దేశించి మామిడి చెట్టు- "తిమ్మప్పా! బాగున్నావా!? నువ్వు ఆరోజు పాతిపెట్టిన మామిడి టెంక నుండి పుట్టుకొచ్చిన చెట్టును నేను. నాకు కొత్తగా జన్మనిచ్చావు. నీకు కోటి కృతజ్ఞతలు" అంది.

తిమ్మప్పకు ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది. మామిడి చెట్టు తనకు కాసిన పండ్లను కొన్ని తిమ్మప్పకు ఇచ్చింది. ఆ మధుర ఫలాలను కొన్ని సంచిలో వేసుకొని, ఓ పండును తింటూ అడవిలోకి వెళ్ళాడు. మామిడిపండును తిన్న తిమ్మప్ప ఈసారి టెంకను విసిరేయలేదు. ఓ గుంతను తవ్వి, అందులో పెట్టి మట్టితో కప్పి కాసిన్ని నీళ్లు పోశాడు. ఇలా వీలున్నప్పుడల్లా చేశాడు. అడవి అంతా చక్కగా చిక్కగా కళకళలాడే ఒక మామిడి తోట తయారైంది.



ఎన్నో పక్షులకు, జంతువులకు, మనుష్యులకు ఆ తోట గాలిని, నీడను, పండ్లను ఇచ్చింది.



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1. నీవు ఎప్పుడైనా ఏవైనా గింజలను, టెంకలను నాటావా ?
2. నీవు నాటిన గింజలు, టెంకలు మొలకెత్తడం చూశావా?
3. ఒక గింజగల పండ్ల, కాయల పేర్లను చెప్పండి.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1. తిమ్మప్ప వేటి కొరకు అడవికి వెళ్ళాడు?
2. తిమ్మప్పకు వేటిని చూసి నోరూరింది?
3. కోపం వచ్చిన తిమ్మప్ప టెంకను ఏమి చేశాడు?

- **అర్థాలు తెలుసుకొంటూ సొంతవాక్యాలలో ఉపయోగిస్తా.**

ఆశ్చర్యం = వింత; మధురం = తీపి; అర్థించుట = అడుగుట;

అనుసరించుట = వెంటపోవుట, అనుకరించుట.

- **ఎక్కువ గింజలు గల కొన్ని పండ్ల చిత్రాలు గీసి పేర్లు రాస్తా.**



- **ఎవరు ఎవరితో అన్నారు?**

ఉదా: నాయనా పొయ్యిలోకి ఎండు పుల్లలు తెస్తావా ?

1. "దయచేసి నన్ను బతికించు."
2. ఏయ్ నాకు కోపం తెప్పించకు.
3. నాకు కొత్త జన్మ ఇచ్చావు. నీకు కోటి కృతజ్ఞతలు.

| తల్లి | తిమ్మప్పతో |
|---|---|
| | |
| | |
| | |

## ● క్రింది వాక్యాలను కథానుసారంగా క్రమంలో అమర్చి రాస్తా.

1. ఆ దారంతా చక్కగా చిక్కగా మామిడి తోటలా తయారైంది.
2. తిమ్మప్ప ఎండు పుల్లలు ఏరుకోవటానికి అడవికి వెళ్ళాడు.
3. తిమ్మప్పకు కోపం వచ్చింది. గొయ్యి తవ్వి అందులో మామిడి టెంకను వేసి మట్టి కప్పాడు.
4. తిమ్మప్పకు మామిడి చెట్టు పండ్లను చూసి నోరూరింది.
5. మామిడిపండు తిని, టెంకను దూరంగా విసిరివేశాడు.
6. తిమ్మప్పకు ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది.
7. తిమ్మప్పా! బాగున్నావా! నువ్వు పాతిపెట్టిన టెంక నుండి పుట్టుకొచ్చిన చెట్టును నేను.

## ● ఊహించండి - రాయండి.

ఒకరోజు కప్ప, జింక, కాకి, చెట్టు ఒకచోట కలుసుకున్నాయి. కప్పతన గొప్పతనం చెప్పటం మొదలు పెట్టింది. మిగతా ప్రాణులు ఏమని ఉంటాయి? చివరికి చెట్టు ఏమి చెప్పి ఉంటుంది?

నేను నీటిలోను, నేలమీద రెండు చోట్లా ఉండగలను.









- 'మామిడిపండు' పదంలో ఎన్ని పదాలు వస్తాయో ఇచ్చిన ఆధారాల సహాయంతో గడినుండి పూరిద్దాం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | | | మా | | |
| 2) | | | మి | | |
| 3) | | | డి | | |
| 4) | | | పం | | |
| 5) | | | డు | | |



ఆధారాలు :

1) అమ్మసోదరుడు
2) 'మిరపకాయ'కు మరో పేరు.
3) 'చలి'కి వ్యతిరేక పదం.
4) రైతులు పండిస్తారు.
5) 'రెండు' తర్వాత వచ్చే అంకె

- పాఠంలో వచ్చిన నామవాచకాలను, సర్వనామ పదాల్ని రాయండి.

| | |
|---|---|
| | |
| | |
| | |

- కార్డులకు క్రమసంఖ్య వేస్తా. వాక్యాలు రాస్తా.

1. | తిమ్మప్పకు | కలిగింది | ఆనందం, | ఆశ్చర్యం |
|---|---|---|---|

.........................................................................................

2.

| నిన్ను | చూస్తానో | చూడు | ఏం |
|---|---|---|---|

..............................................................................

3.

| టెంకను | కప్పాడు | వేసి | మట్టి |
|---|---|---|---|

..............................................................................

- సరియైన విరామ చిహ్నాలతో రాస్తా.



1. ఆ మధురఫలాలను కొన్ని సంచిలో వేసుకొని ఒక పండును తింటూ అడవిలోనికి వెళ్ళాడు

..............................................................................................

2. వామ్మో టెంకె మాటలాడుతుందేమిటి

..............................................................................................

3. ఇదేం చిత్రం బాబోయ్ అంటూ గంపను పడవేసి పరుగు అందుకున్నాడు

..............................................................................................



చదువుదాం-తెలుసుకుందాం.

# వార్తా పత్రిక

- వార్తా పత్రిక కత్తిరింపులోని పతాక శీర్షిక, ఉపశీర్షికలు, వార్తను చదువుదాం. మిత్రులతో చర్చిద్దాం.

## ఇద్దరు పెద్దల ప్రాణాలు కాపాడిన 11 ఏళ్ల ధైర్యవంతుడు ఆరోమల్



**కేరళ-కొల్లాయిల్ :** ఇది ఒక యదార్థ సంఘటన. ధైర్యానికి వయస్సు అడ్డు కాదు అని నిరూపించిన 11 ఏళ్ల చిన్నారి ఆరోమల్ ఎస్.ఎం. సాహస గాథ. కేరళ రాష్ట్రానికి చెందిన ఈ బాలుడు తన కంటే వయస్సులో పెద్ద వారైన ఇద్దరు మహిళలు 14 అడుగుల లోతు చెరువులో మునిగి పోతుంటే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యంగా నీళ్లలో దూకి వారిద్దరినీ కాపాడాడు. ఈ మహాకార్యాన్ని చేసి భారత ప్రభుత్వం నుండి జాతీయ ధైర్య సాహసాల పురస్కారాన్ని అందుకున్న సాహస బాలుడు అరోమల్ ఎస్.ఎం.

### ప్రాణాపాయంలో ఇద్దరు మహిళలు

కేరళలోని కొల్లాయిల్ గ్రామానికి చెందిన 32 సంవత్సరాల మహిళ పేరు శుభ. ఓణం పండుగ సందర్భంగా శుభ మేనకోడలు 16 సంవత్సరాల ఆర్య అతిథిగా ఆమె ఇంటికి వచ్చింది. ఒక రోజు శుభ తన మేనకోడలు ఆర్యను తీసుకుని దుస్తులు ఉతకడానికి అమోట్టుకోణం చెరువుకు వెళ్ళారు. ఇంతలో ప్రమాదవశాత్తు ఆర్య చెరువులో పడిపోయింది. శుభ కంగారు పడి తన ఇంటికి అతిథిగా వచ్చిన ఆర్యను కాపాడాలను చెరువులోకి దూకింది. ఆ చెరువు 14 అడుగుల లోతైనది. ఇద్దరూ నీళ్లల్లో మునిగి పోతూ చేతులు పైకెత్తి ఊపుతూ కాపాడ మని సంకేతాలు చేస్తున్నారు. ఒడ్డున ఉన్న శుభ పిల్లలు భయపడిపోయి నీళ్ళల్లో మునుగుతున్న వారిని కాపాడ మని బిగ్గరగా ఆర్తనాదాలు చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న 11 సంవత్సరాల ఆరోమల్ ఎస్.ఎం. పిల్లల కేకలు విని శరవేగంతో నీళ్లల్లో దూకి ఆ ఇద్దరినీ ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడాడు.

### రెండు జీవితాలను కాపాడిన ఆరోమల్

ఈ ఘటనలో ఆరోమల్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అతని ధైర్యం



రెండు నిండు జీవితాలను కాపాడింది. ఆరేళ్ల వయస్సులో ఈత నేర్చుకున్న ఆరోమల్ తనకంటే వయస్సులో పెద్ద వారు, శారీరకంగా బరువైనవారిని ఎలా ఒడ్డుకు తేగలిగాడని అందరూ ఆశ్చర్యపోయారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన బాలలకు ఇచ్చే బాపు గైధాని పురస్కారాన్ని 2016లో ప్రధాని చేతుల మీదుగా ఆరోమల్ ఎస్.ఎం. కు అందించారు. బాల్యం నుండే ధైర్యం, సహాయ స్పృహ ఎంత ముఖ్యమో ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. మన కోసం మనం జీవించడం గొప్ప విషయం కాదు. ఇతరులకు మనకు చేతనైన సహాయం చేయాలి. అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి అని భావించాలి. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించేలా చేయడం వల్ల మానవత్వం కలకాల సజీవంగా ఉంటుంది.

శీర్షిక : ......................................................................................

ఉప శీర్షిక : ......................................................................................

......................................................................................................

ఉ. సూచన : • పై వార్తా పత్రిక కత్తిరింపు మరియు ఇతర పత్రికల కత్తిరింపులలోని పరిచిత, అపరిచిత పదాల పట్టికను నల్లబల్లపై రాయించండి. • వివిధ పరిచ్ఛేదాలనిచ్చి, వాటికి శీర్షిక, ఉపశీర్షికలు రాయమనండి.

# 19 గేయ ప్రదర్శన

(ఉపాధ్యాయుడు బాలసభ సభ్యులను నాలుగు జట్లుగా చేశారు. ప్రతి శనివారం ఒక్కోజట్టు ఒక గేయాన్ని ప్రదర్శించాలని చెప్పారు.)

మొదటి జట్టు నాయకుడు రాజీవ్ : అందరికీ నమస్కారం. ఈ రోజు మార్చి-22 అంతర్జాతీయ జలదినోత్సవం. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. మా జట్టు వారు ఇప్పుడు 'వాన సందడి' గేయాన్ని ప్రదర్శిస్తారు.




రాజీవ్ : జట్టు వారు చక్కగా ప్రదర్శించారు. ఇప్పుడు నీటి ఉపయోగాలను గురించి హారిణి మాట్లాడుతుంది.

హరిణి : సభకు నమస్కారం. నీరు మనకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. తాగడానికి, వంటకు, స్నానం మొదలైన వాటికి పంటలు పండించడానికి...

రాజీవ్ : హరిణి, నీటి గురించి చక్కగా వివరించింది. ఇప్పుడు మన ఉపాధ్యాయులవారిని మాట్లాడవలసినదిగా కోరుచున్నాను.

ఉపాధ్యాయుడు : విద్యార్థులు చక్కని ఉచ్చారణతో, అభినయంతో ప్రదర్శించారు కదూ! నీటి ఉపయోగాలను గురించి కూడా చక్కగా చెప్పారు. నీరు చాలా విలువైనది. అందుకే నీటిని మనం వృధా చేయరాదు. నీటి పంపులను వదలివేయరాదు. వర్షపు నీటిని ఇంకుడు గుంతలలో పడునట్లు చేసి భద్రపరచాలి.

## జలమే జగతికి జీవనాధారం

వచ్చే వారం రెండవ జట్టు వారు ఒక చక్కని గేయంతో సిద్ధపడండి.

జైహింద్!





## ఇవి చేద్దాం





- **మాట్లాడుకుందాం.**

1. గేయాన్ని జట్ల వారీగా అభినయిస్తూ ప్రదర్శించండి.
2. మేఘాలు ఎలా ఏర్పడుతాయి?
3. మీ ఇంట్లో నీటిని ఏ ఏ పనులకు వాడుతారు?

- **గేయంలోని ధ్వన్యనుకరణ పదాలు ఏరి రాస్తా.**

ఉదా: జడిజడి, ..........................., ..........................., ...........................

కృత్యం : కింది గేయాలను అభినయంతో పాడండి.

1. వానా వాన వల్లప్ప (తెలుగు)
2. రెయిన్ రెయిన్ (ఇంగ్లీషు)
3. యేరే యేరె పావసా (మరాఠీ)

- సరైన విరామ చిహ్నాలను పెట్టి పరిచ్ఛేదాన్ని రాయండి - చదవండి.

ఒక అడవిలో జింక ఎలుక కుందేలు నక్క తాబేలు ఏనుగు కాకి సింహం మొదలగు జంతువులు ఉన్నాయి ఒకసారి సింహానికి జబ్బు చేసింది జంతువులన్నీ కలసి పరామర్శించటానికి సింహం గుహకు వెళ్ళాయి ఏమిటిలా వచ్చారు అందరూ ఒక్క సారిగా.... విశేషాలేమిటి అని సింహం అడిగింది. రాజా మీకు జబ్బు చేసిందని తెలిసి చూడ్డానికి వచ్చాము. వైద్యుడిని తీసుకురమ్మంటారా మృగరాజా అని జంతువులు అన్నీ అన్నాయి.

- చిత్రాన్నిచూసి నీటి ఉపయోగాలను సంభాషణ రూపంలో రాస్తా.



..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

● ఇచ్చిన పదానికి అదే పదం జోడించి కొత్తపదం తయారుచేద్దాం. దానిని వాక్యంలో ఉపయోగిద్దాం.

ఉదా : జడి + జడి = జడిజడి

వాక్యం : జడిజడి వానలు కురిసాయి.

1. గణ + ______ = ..............................

వాక్యం : ......................................................................

2. ______ + గల = ..............................

వాక్యం : ......................................................................

● పరిచ్ఛేదము చదువుతా - ఏకవచనం - బహువచనం పదాలు రాస్తా.

రహేజా కాలనీలోని పిల్లలంతా కలిసి జిబాబాయి ఉద్యానవనానికి వెళ్ళారు. అక్కడ గులాబి, మల్లె, చేమంతి మొక్కలు చూశారు. ఎంతో అందమైన పూలతీగలు చెట్లకు అల్లుకొని ఉన్నాయి. అక్కడ పెద్దపెద్ద చెట్లు కూడా ఉన్నాయి. వాటిపైన కోతులు, కోతిపిల్లలు వేలాడుతూ అల్లరి చేస్తున్నాయి. నీటి మడుగులో కప్పలు, బాతులు, కొంగలు, తాబేళ్ళు మొదలగు వాటిని చూస్తూ ఆనందించారు. రకరకాల ఆటలు ఆడకున్నారు. చెట్లు నీడలో కూర్చొని వాళ్ళు తీసుకెళ్ళిన అల్పాహారాన్ని తిన్నారు. తర్వాత మిగిలిన చెత్త కాగితాలను చెత్త డబ్బాలో వేశారు. తోటమాలి పిల్లలందరిని మెచ్చుకున్నాడు. పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ప్రధానకారణం.

పై పరిచ్ఛేదాన్ని చదవండి. అందులోని ఏకవచన-బహువచన పదాలను పట్టికలో రాయండి.

| ఏక వచనం | బహువచనం |
|---|---|
| | |

● కింది పదాలకు పర్యాయ పదాలు రాస్తా.

చెట్టు = .................., పువ్వు = ..............., జనని = ..................

నీరే జగతికి మూలాధారం

# 20. నీతి పద్యములు

వెలుగు రాక ముందే వేగ నిదురు లెమ్ము
ప్రొద్దు బొడవ నిదుర బోవరాదు
సోమరితనమేల శుచి శుభ్రముల యందు
తెలిసి నడుచు కొమ్ము తెలుగు బిడ్డ

ఓ తెలుగు బిడ్డా!సూర్యుడు ఉదయించక ముందే నిద్రలేవాలి. ప్రొద్దెక్కే వరకు నిద్రపోకూడదు. స్వచ్ఛతగా, శుభ్రంగా ఉండటంలో సోమరితనము కూడదు. వీటిని తెలిసి నడుచుకొనుము.

శ్రద్ధ లేనియెడల చదువు సాములు రావు
శ్రద్ధయున్నరాని చదువులేదు
శ్రద్ధ కలిగినేని చంద్రమండల యాత్ర
సులభసాధ్యమె యగు తెలుగు బిడ్డ

ఓ తెలుగు బిడ్డా! ఆసక్తి లేనిదే చదువు, వ్యాయామం ఏవి రావు. ఆసక్తి ఉంటే నేర్చుకోలేని విద్య లేదు. ఆసక్తి ఉంటే చంద్రమండలానికి కూడా సులభంగా వెళ్లగలము.

పలువురున్న చోట పాఠాలు వినువేళ
నిద్రపోవుచోట చదువు వేళ
సభలనున్నవేళ సద్దు లేకుండగా
మెలగుమయ్య నీవు తెలుగు బిడ్డ

ఓ తెలుగు బిడ్డా! చాలామంది ఉన్నచోట, పాఠాలు వినే సమయంలో, నిద్రపోవు స్థలంలో, చదువుకునే వేళలో, సభలో ఉన్న సమయంలో చప్పుడు చేయకుండా ఉండాలని నీవు తెలుసుకో.

  

## ఇవి చేద్దాం

  

### ● మాట్లాడుకుందాం

1. నీవు ప్రతిరోజు ఉదయం ఎన్ని గంటలకు నిద్రలేస్తావు?
2. స్నానం చేయడానికి బద్ధకిస్తావా?
3. 'తెలిసినడుచుకొనుము' అంటే ఏమిటి?
4. చాలామంది ఉన్నచోట నీవు ఎలా ప్రవర్తిస్తావు ?

### ● ఆలోచించండి - చెప్పండి - రాయండి.

1. వేకువన నిద్ర లేవడం వలన ఉపయోగాలు.
2. శ్రద్ధయున్న రాని చదువులేదు అంటే ఏమిటి?
3. ఏ ఏ చోట్ల చప్పుడు చేయరాదు?

### ● అర్థాలు తెలుసుకుంటా, సొంతవాక్యాల్లో ఉపయోగిస్తా.

ప్రొద్దు = సూర్యుడు, వేళ, సమయం, కాలం; శ్రద్ధ = ఆసక్తి. అభిరుచి;

సద్దు = చప్పుడు, ధ్వని; సాములు = వ్యాయామం

### ● చర్చించండి.

1. వెలుగు రాకముందే వేగ నిదురలెమ్ము.
2. శ్రద్ధగా యున్న రాని చదువులేదు.
3. సద్దు లేకుండా ఎక్కడ, ఎందుకు ఉండవలెను?

### ● ఉపాధ్యాయుని సహాయంతో పదసమూహానికి బదులుగా వచ్చే పదం రాస్తా.

| | |
|---|---|
| ప్రయాణం చేసేవారు .......................... | దానం చేసేవాడు ................................ |

విద్యార్థి సూచన : సార్వజనిక లేదా పాఠశాల గ్రంథాలయంలోని నీతి పద్యాల పుస్తకం చదవండి. అపరిచిత పదాల అర్థాలను తెలుసుకొని చెప్పండి. నోటుపుస్తకంలో రాసుకోండి.

ఉపాధ్యాయ సూచన: అన్నమయ్య, త్యాగయ్య సంకీర్తనల వీడియోలను డిజిటల్ తెరపై చూపండి.

● 'వెలుగురాక ముందే' అను వాక్యంలోని ప్రతి అక్షరం వచ్చే విధంగా ప్రక్కన ఇచ్చిన ఆధారాలతో గడినుడి పూరిస్తా.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | | వె | | | |
| 2) | | లు | | | |
| 3) | | గు | | | |
| 4) | | రా | | | |
| 5) | | క | | | |
| 6) | | ముం | | | |
| 7) | | దే | | | |

ఆధారాలు :

1) 'పెరుగు' చిలికితే వచ్చును.

2) నిమ్మరసం రుచి.

3) ద్రాక్ష పండ్ల సమూహాన్ని ఇలా అంటారు.

4) 'పగలు' పదానికి వ్యతిరేక పదము.

5) మామిడి విత్తనంకు మరోపేరు

6) 'వెనుక' పదానికి వ్యతిరేక పదము

7) దేశముపై ఉన్న భక్తి.



● కింది నీతి వాక్యాలు చూచిరాత రాస్తా.

1. ఆరోగ్యమే మహా భాగ్యము.

..............................................................................

..............................................................................



2. శ్రద్ధతో చదువుకుంటే మంచిది.

..............................................................................

..............................................................................

3. నిశ్శబ్దంగా వినవలెను.

..............................................................................

..............................................................................

ప్రాజెక్టు పని : శతక పద్యాలు సేకరించండి. తరగతిలో చదివి వినిపించండి. డిజైన్లు గీసి గోడ పత్రికగా ప్రదర్శించండి.

హలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.
2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.
3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098 NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) 1098–అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

नए समाज की ओर
Towards a new dawn

ఉపాధ్యాయ సూచన : POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।




महाराष्ट्र राज्य पाठ्यपुस्तक निर्मिती व अभ्यासक्रम संशोधन मंडळ

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

बालभारती इयत्ता तिसरी (तेलुगु)

₹ 68.00